ప్రజాశక్తి

ఆదివారం 26 ఫిబ్రవరి 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

భవిష్యత్ భేటీలు

- రాజకీయపార్టీల్లో వాడీవేడి చర్చలు
- టిక్కెట్ల కోసం ప్రయత్నాలు తీవ్రతరం చేస్తున్న నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సిఎం జగన్‌తోనూ..అటు తెలుగుదేశం అధినేత చంద్రబాబు.. జనసేన నేత పవన్‌కళ్యాణ్‌తో ఇటీవల కాలంలో ఆశావహులు భేటీలు వాడీవేడి చర్చకు తావిస్తున్నాయి. ఎన్నికలు సమీపించే కొద్ది పోటీ కోసం పావులు కదుపుతున్నారు. ఉన్న స్థానాలను పదిలం చేసుకునేందుకు కొందరు.. కొత్తగా ఎక్కడైనా బెర్తు కోసం మరికొందరు నేతలు గట్టి ప్రయత్నాలు మొదలు పెట్టారు. జిల్లా నేతలతో మంతనాలు జరుపుతున్నారు. అనంతరం కీలక నేతల సూచనలతోనే అధినేతలను కలుస్తున్నారు. బయటకు చెప్పకపోయినా అధినేత ఎదుట తమ అభిప్రాయాలను, రాజకీయ భవిష్యత్‌ను చెప్పుకుంటున్నట్లు చర్చ సాగుతోంది. అవకాశాలు కల్పించాలని కోరుకుంటున్నారు. సామాజిక ఆర్థిక సమీకరణలను తెలియజేస్తున్నారు. టిక్కెట్ల చుట్టూ ఇప్పుడు రాజకీయాలు సాగుతున్నాయి. పార్టీల్లో పోటీదారులపై స్పష్టత దిశగా వ్యూహాలు నడుస్తున్నాయి. ఎవరెక్కడ పోటీ చేస్తారనే దానిపై సంకేతాలు ఇచ్చేలా అధిష్టానం నుంచి ప్రయత్నాల్లో ఉన్నారు. చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరన్నదీ ఇప్పటికే రెండు ప్రధాన పార్టీల్లోనూ స్పష్టమైంది. చీరాల్లో ఉన్న సందిగ్ధత వీడింది. పోతుల సునీతకు ఎమ్మెల్సీ ఇవ్వడంతో అక్కడ కరణం పోటీకి అవాంతరం తొలగిపోయింది. సిఎం జగన్ నేరుగా వారినే పిలిచి మాట్లాడారు. గెలుపు కోసం పనిచేయాలని నేతలకు సూచించారు. అద్దంకిలోనూ వైసిపి నుంచి పోటీ చేసే చైతన్యకు అన్ని రకాలుగా లైన్‌క్లియర్ అయ్యింది. తాజాగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఆయన తనయుడూ సిఎం జగన్‌ను కలవడం చర్చగా మారింది. మర్యాదపూర్వకంగానే కలిశామని చెబుతోన్న శిద్దా రాఘవరావు సిఎంను కలిసినప్పుడు భవిష్యత్ రాజకీయాలపై చర్చించి ఉంటారనే చర్చ సాగుతోంది. వివాదాలకు దూరంగా ఉండే అయన కీలకమైన విషయాలను గుంభనంగానే ఉంచుతారు. తొందరపడి బయటకు చెప్పే పరిస్థితి లేదు. దర్శి నుంచి పోటీకి సిద్ధమవుతున్నామని గతంలోనే శిద్దా చెప్పారు. సిఎం జగన్ కూడా ▶ 2లో

'ఎమ్మెల్సీ' ఓటర్ల

తుది జాబితా విడుదల

- పట్టభద్ర ఓటర్లు 3.81 లక్షలు
- ఉపాధ్యాయ ఓటర్లు 27,694 మంది
- ప్రకటించిన చిత్తూరు కలెక్టర్, ఆర఼్ హరినారాయణన్

ప్రజాశక్తి-చిత్తూరు

ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల తుది జాబితాను విడుదల చేసినట్లు చిత్తూరు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి యం.హరి నారాయణన్ తెలిపారు. ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్లకు సంబందించి ఆరు జిల్లాల పరిధిలో అన్నమయ్య, బాపట్ల, చిత్తూరు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు (నెల్లూరు), తిరుపతి జిల్లాలలో మొత్తం 320 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా మొత్తం 3,81,181 మంది ఓటర్లు ఉన్నారన్నారు.

చిత్తూరు జిల్లా 48 పోలింగ్ స్టేషన్ల పరిధి లో మొత్తం ఓటర్లు 54,152 మంది కాగా ఇందులో 35,189 పురుషులు, 18,960 మంది మహిళలు, ముగ్గురు ఇతరులు ఉన్నారన్నారు. తిరుపతి జిల్లాలో 62 పోలింగ్ స్టేషన్ల పరిధి లో మొత్తం ఓటర్లు 86,941 మంది ఉండగా, ఇందులో 53,435 పురుషులు, 33,494 మంది మహిళలు, 12 మంది ఇతరులు ఉన్నారు. అన్నమయ్య జిల్లా 21 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఓటర్లు 23,838 కాగా ఇందులో 15,490 పురుషులు, 8,345 మంది మహిళలు, ముగ్గురు ఇతరులు ఉన్నారు. బాపట్ల జిల్లా 24 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఓటర్లు 26,390 మంది ఉండగా ఇందులో 17,626 పురుషులు, 8,763 మంది మహిళలు, ఒక్కరు ఇతరులు ఉన్నారు. ప్రకాశం జిల్లా 86 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఓటర్లు 82,225 ఉండగా ఇందులో 55,703 పురుషులు, 26,517 మంది మహిళలు, ఇదుగురు ఇతరులు ఉన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు (నెల్లూరు) జిల్లాలో 79 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఓటర్లు: 1,07,635 ఉండగా ఇందులో 68,423 పురుషులు, 39,205 మంది మహిళలు, ఏడుగురు ఇతరులు ఉన్నారు.

27,694 మంది ఉపాధ్యాయ ఓటర్లు

ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్నమయ్య, బాపట్ల, చిత్తూరు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు (నెల్లూరు), తిరుపతి జిల్లాలలో మొత్తం 175 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 27,694 మంది ఓటర్లు ఉన్నారు. చిత్తూరు జిల్లా 31 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఓటర్లు 3,887 మంది ఉండగా.. ఇందులో 2,341 పురుషులు, 1,546 మంది మహిళలు ఉన్నారు. తిరుపతి జిల్లా 37 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఓటర్లు 6,132 ఉండగా ఇందులో 3,604 పురుషులు, 2,528 మంది మహిళలు ఉన్నారు. అన్నమయ్య జిల్లా 15 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఓటర్లు 1,932 కాగా ఇందులో 1,180 పురుషులు, 752 మంది మహిళలు. ఉన్నారు. బాపట్ల జిల్లా 13 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం 1,789 మంది మొత్తం ఓటర్లు ఉండగా ఇందులో 1094 పురుషులు, 695 మంది మహిళలు ఉన్నారు. ప్రకాశం జిల్లా 40 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఓటర్లు 5,789 ఉండగా, ఇందులో 3,691 పురుషులు, ▶ 2లో

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపుతోనే

సమాజ మార్పు సాధ్యం

- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి
- మీగడ వెంకటేశ్వరరెడ్డి, బాబురెడ్డిని గెలిపించాలని ప్రచారం

వాకర్స్‌తో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-చీరాల

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, పి.బాపిరెడ్డి గెలుపుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని వారు గెలిస్తే ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపైనే కాకుండా సమాజంలో ఉన్న పేదలు, కార్మికులు కష్టజీవుల సమస్యలపై శాసనమండలిలో ప్రస్తావిస్తూ ప్రజల పక్షాన ఉండి పోరాటాలు నిర్వహిస్తున్నారని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. తూర్పు, రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థులయిన మీగడ వెంకటేశ్వం రెడ్డి, పి.బాబురెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం పట్టణంలోని విస్తృత ప్రచారం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ బాయ్స్ హైస్కూల్‌లో వాకింగ్‌లో వాకర్సును కలిసి విస్తత ప్రచారం చేశారు. అనంతరం ఎల్ఐసి ఆఫీస్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో అలాగే ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు, కార్మిక సంఘ నాయకులు కలిసి చీరాల పట్టణంలోని పిడిఎఫ్ అభ్యర్థులు గెలిపించాలని విస్తత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో రాష్ట్రప్రభుత్వం అనేక అడ్డదారులు తొక్కుతూ ఎన్నికల్లో గెలవాలని నిబంధనలు ఉల్లంఘిస్తున్నారన్నారు. ఎన్నికల కమిషనర్ ఎన్నికలు ప్రశాంతంగా నిబంధనల ప్రకారం జరిగే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యోగ, కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమయిందని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులందరూ కూడా విస్తత ప్రచారం నిర్వహించి.. రాష్ట్ర ప్రభుత్వం చేసిన మోసాలను పట్టభద్రులకు తెలియజేసి మన పిడిఎఫ్ అభ్యర్థులు గెలిపించుకోవడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఒక హెచ్చరిక లాగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు బిక్షాలు, జానీబాషా, కె.శ్రీను, రామా రావు, సురేష్, వసంతరావు, బాబూ రావు, కష్ణమోహన్, కొండయ్య, అగస్టిన్, సుధాకర్, మనోజ్, కిరణ్, వి.రాణి, మణిలాల్, శరత్, సురేష్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు సరిగ్గా భోజనం పెట్టని

వార్డెన్‌పై వేటు

వార్డెన్ జగదీశ్వరి (ఫైల్)

- ఎస్ఎఫ్ఐ పోరాటంతో ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్
- ఉత్తర్వులు జారీ చేసిన ఇన్‌ఛార్జి కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి-శింగరాయకొండ

విద్యార్థినులకు సరిగ్గా భోజనం పెట్టని శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించిన ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్‌పై వేటు పడింది. వార్డెన్ జగదీశ్వరిని సస్పెండ్ చేస్తూ ఇన్‌ఛార్జి కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. శింగరాయకొండ జూనియర్ కళాశాల చదువుతున్న ఎస్సీ విద్యార్థినులు మూలగుంటపాడులో ఓ అద్దె భవనంలో ఉన్న హాస్టల్‌లో ఉంటున్నారు. అక్కడ హాస్టల్ వార్డెన్‌గా జగదీశ్వరి, కుక్‌గా గోవిందమ్మ ఉంటున్నారు. అయితే హాస్టల్లో ఉన్న వీరిద్దరి మధ్య వివాదాల కారణంగా హాస్టల్లో భోజనం వండకుండా విద్యార్థినులను ఇబ్బంది పెడుతున్నారు. ఆకలిని తట్టుకోలేని విద్యార్థినులు జూనియర్ కళాశాలకు వెళ్లి గత వారం అక్కడి అధ్యాపకులకు వివరించారు. కళాశాల చెందిన అధ్యాపకులు హాస్టల్ కు వచ్చి అక్కడ పరిస్థితులను చూసి ఆశ్చర్య పోయారు. ఎస్ఎఫ్ఐ నాయకులు పేమలు బాబూరావు, వల్లూరు రవి అక్కడకు చేరుకొని.. విద్యార్థులతో సమావేశమై పరిస్థితిని తెలుసుకున్నారు. మండల అభివద్ధి అధికారి షేక్ జమీఉల్లాకు తహశీల్దార్ సిహెచ్.ఉషాకు సమాచారం అందించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు అక్కడికి వచ్చిన అధికారులకు అక్కడ హాస్టల్లో వసతులను చూపించారు. బాలికలు ఉండే హాస్టల్లో కనీసం స్నానపు గదులు, మరుగుదొడ్ల సౌకర్యం కూడా సరిగా లేదని అధికారులకు వివరించారు. అధికారులు వెంటనే ఉన్నతాధికారులకు సమాచారాన్ని తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు పేముల బాబురావు, వల్లూరు రవి, దామతోటి శ్రీనివాస రావు ఇన్‌ఛార్జి సోషల్ వెల్ఫేర్ డిడి యు.దానయ్యను కలసి హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని మరోసారి వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్‌కి అధికారులు పూర్తిస్థాయిలో నివేదికను అందజేయడంతో పాటు కొండపి శాసన సభ్యులు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి కూడా బాలికల హాస్టల్‌ను సందర్శించారు. అక్కడ ఉన్న వసతులను పరిశీలించి విద్యార్థినిలతో సమావేశమై వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే జిల్లా రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థినుల పరిస్థితి గురించి వివరించారు. అధికార పార్టీకి చెందిన కొండపి వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు మాత్రం హాస్టల్‌ను సందర్శించి.. 'భోజనం పంపిస్తాను.. చదువుకోండి..' అంటూ చెప్పి వెళ్లారు. ఆయన భోజనం పంపిస్తూ అద్దె భవనానికి సోకులు దిద్దే ప్రయత్నం మొదలుపెట్టారు. అయితే అధికారులు పంపించిన ▶ 2లో

భవిష్యత్ భేటీలు

(మొదటిపేజీ తరువాయి)

పార్టీలో చేరే సమయంలో టిక్కెట్టు హామీ ఇచ్చారని తన అనుచరుల వద్ద వెల్లడించారు. అయితే తాజా భేటీలో దర్శి టిక్కెట్టుపై ఏమైనా మాట్లాడారా? సిఎం నుంచి ఎలాంటి స్పందన వచ్చింది? శిద్దా రాజకీయ అడుగులు ఎలా ఉంటాయనే దానిపై చర్చ నడుస్తోంది. దర్శి నియోజకవర్గంలోనూ ఇదే వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారింది. ఇక దర్శి నుంచే జనసేన నుంచి టిక్కెట్టు ఆశిస్తున్న పమిడి రమేష్ ఇటీవలే జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను కలిశారు. దర్శి సీటు ఆశించినట్లు చెబుతున్నారు. టిక్కెట్టు వ్యవహారం ఇప్పట్లో తేల్చలేమని, పార్టీలో చేరే పనిచేస్తుంటే అవకాశాలు పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. దర్శి తెలుగుదేశం ఇన్‌ఛార్జిగా ఆయన ఇటీవలే రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అక్కడ నుంచే మరో కీలక ప్రజాప్రతినిధి కూడా జనసేనతో టచ్‌లో ఉన్నారనే ప్రచారం కూడా ఉంది. మిగతా నియోజకవర్గాల్లోనూ టిక్కెట్టుపై ధీమా లేని ముఖ్యనేతలు ఇతర పార్టీల నేతలను రహస్యంగా కలుస్తున్నారు. ఉన్న పార్టీలో సీటు రాకుంటే మరో పార్టీ అనే ధోరణిలోనే ఉన్నారు. ఇప్పుడు పాలకపక్షంలో చూస్తే పశ్చిమాన ఎక్కువ నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి నడుస్తోంది. కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, దర్శి, కొండపి నియోజకవర్గాల్లో వర్గపోరు తీవ్రంగా ఉంది. ఎమ్మెల్యేలకు పోటీగా బలమైన నేతలు టిక్కెట్టు ఆశిస్తున్నారు. బలమైన సామాజికవర్గం నుంచి ద్వితీయశ్రేణి నేతలు ఆయా నియోజకవర్గాల్లో సిట్టింగు ఎమ్మెల్యేల పెత్తనాన్ని సహించలేకపోతున్నారు. అధికారం మాదే భావన ఈ సామాజికవర్గం నేతల్లో ఉంది. జిల్లా నేతల మెతకవైఖరి గానీ, ప్రోత్సాహం వల్ల గానీ కొన్ని నియోజకవర్గాల్లో గొడవలు, వివాదాలు కొనసాగుతున్నాయనే చర్చ ఉంది. ఎమ్మెల్యేల్లోనే ఈ అభిప్రాయం ఉంది. ఎమ్మెల్యేలకు, ద్వితీయశ్రేణి నేతలకు అంతరం బాగా పెరిగింది. కొన్ని నియోజకవర్గాల్లో వీధిపోరాటాలు నడుస్తున్నాయి. కొండపి పాలకపక్షంలో పరిస్థితి అదుపుతప్పింది. అసమ్మతినేతల ఇళ్లపై దాడులకు దిగుతున్నారు. ఇక్కడ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు, మాజీ ఇన్‌ఛార్జి డాక్టర్ వెంకయ్య వర్గాల నడుమ ప్రచ్ఛన్న యుద్ధమే సాగుతోంది. ప్రతిపక్షంతోనూ ఈ స్థాయిలో వైరం కనిపించడం లేదు. అక్కడ తెలుగుదేశం-వైసిపి మధ్య కంటే వైసిపిలోని రెండు వర్గాల మధ్యే గొడవలు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడా టిక్కెట్టుపై స్పష్టత లేదు. ఆఖరు దాకా తేల్చే పరిస్థితిలో కూడా అధిష్ఠానం కనిపించడం లేదు. ఇక తెలుగుదేశంలో దాదాపుగా అన్ని స్థానాల్లోనూ పోటీచేసే అభ్యర్థులు దాదాపుగా ఖరారయ్యారు. దర్శి మినహా అన్ని నియోజకవర్గాల్లో ఇప్పుడున్న ఇన్‌ఛార్జిలకే టిక్కెట్టు దక్కుతాయనే చర్చ ఉంది.

ఎమ్మెల్సీ ఓటర్ల తుది జాబితా విడుదల

(మొదటిపేజీ తరువాయి)

2,098 మంది మహిళలు ఉన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు (నెల్లూరు)జిల్లా లో 39 పోలింగ్ స్టేషన్ల పరిధి లో మొత్తం ఓటర్లు: 8,165 కాగా ఇందులో 4,915 పురుషులు, 3,250 మంది మహిళలు ఉన్నట్లు చిత్తూరు జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి తెలియజేశారు.

వార్డెన్‌పై వేటు

(మొదటిపేజీ తరువాయి)

నివేదికను బట్టి హాస్టల్ వార్డెన్ జగదీశ్వరిని సస్పెన్షన్ చేస్తూ ఇన్‌ఛార్జి కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు శుక్రవారం రాత్రికి వార్డెన్‌కి ఇచ్చేందుకు అధికారులు వెళ్లగా తాను తీసుకోనంటూ వెనక్కు పంపింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం లెక్కచేయని పరిస్థితి ఇక్కడ ఉంది. బాపట్ల జిల్లా, చీరాలలో పనిచేస్తూ జగదీశ్వరి అక్కడ కూడా హాస్టల్ విద్యార్థులకు భోజనం పెట్టనందున సస్పెండ్ అయినట్లు సమాచారం. ఇప్పుడు కూడా అదే రీతిలో శింగరాయకొండలో సస్పెండ్ అయ్యారు.

వర్మీ కంపోస్టుపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-చీరాల

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నర్సరీ అధికారి చంద్రారెడ్డి

స్థానిక యార్లగడ్డ అన్నపూర్ణాంబ ప్రభుత్వ మహిళ కళాశాల, చీరాల ద్వితీయ సంవత్సరం హార్టికల్చర్ విద్యార్థులు ఆంధ్రప్రదేశ రాష్ట్ర జీవ వైవిధ్య మండలి చీరాలలోని నర్సరీని సందర్శించారు. నర్సరీ అధికారి చంద్రారెడ్డి విద్యార్థులకు వర్మి కంపోస్టు తయారీ, వర్మివాష్ తయారీ విధానం తెలియజేస్తూ వారు తయారు చేస్తున్న వర్మి వాష్, వర్మికంపోస్టు మరియు పచ్చిరొట్ట విధానం ద్వారా పంట దిగుబడిని పెంచవచ్చని తెలిపారు. సేంద్రియ ఎరువులు అంతేకాకుండా నర్సరీ బెడ్స్ తయారీ విధానం తెలిపారు. గ్రాఫ్టింగ్ టెక్నిక్స్‌ను విద్యార్థులకు తెలియజేశారు. ఆయుర్వేద మొక్కలు, ఔషధ మొక్కలు, నక్షత్ర మొక్కలు, పండ్లు మొక్కలు విద్యార్థులు చూడడం ద్వారా వాటి ఉపయోగాలు తెలుసుకొని జ్ఞానాన్ని పొందుతారు అని హార్టికల్చర్ ఉపాధ్యాయురాలు కుమారి షేక్ జరీనా బేగం తెలియజేశారు.

సేవా కార్యక్రమాల్లో రోటరీ ముందుంటుంది

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలైన చిరువ్యాపారులకు తోపుడు బండ్ల పంపిణీ జరిగింది. రోటరీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 8 మందికి రూ.1.20 లక్షల విలువ చేసే బండ్లను అందించినట్లు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నాగభైరు శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యం లో రోటరీ వారోత్సవాల సందర్భంగా పర్చూరు బిఎఆర్‌టిపి జూనియర్ కళాశాల ఆవరణలో 4 మండలాల స్థాయిలో 10 పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, విద్య పట్ల పోటీతత్వం పెంచేందుకు దోహద పడతాయని వివరించారు. పోటీలలో ఇంకొల్లు నివేది హైస్కూలు విద్యార్థులు విన్నర్స్‌గా నిలవగా, ఎన్ఎన్‌బిబిపి ప్రభుత్వ పాఠశాల వీరన్నపాలెం వారు రన్నర్స్‌గా నిలిచారు. 3వ బహుమతిని నాగులపాలెం గురుకుల పాఠశాల కైవసం చేసుకున్నారు. కార్యక్రమానికి ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా ఇ చింపిరెడ్డి వ్యవహరించారు. న్యాయనిర్ణేతలుగా కె పౌలస్, బి నాగగోపి, ఆర్ రుషి, ఎ చంద్రిక పాల్గొన్నారు. గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.2,516 కోట శ్రీనివాసరావు అందజేశారు. రెండో బహుమతిని రూ.1,216 ఆకుల వెంకటేశ్వర్లరావు అందజేశారు. విజేతలకు కరస్పాండెంట్ కృష్ణంశెట్టి రమేష్‌బాబు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సభ్యులు గడ్డిపాటి శ్రీనివాసరావు, కోట హరిప్రసాదు, కోమటి ఆంజనేయులు, కొల్లా నరేంద్రకుమార్, కోట శ్రీనివాసరావు, వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర కిలో రూ.200

ప్రజాశక్తి-మద్దిపాడు

వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రంలో శనివారం కిలో పొగాకు ధర రూ.200 పలికినట్లు వేలం నిర్వహణాధికారి సత్య శ్రీనివాస్ తెలిపారు. మొత్తం 428 బేళ్లు అమ్మకానికి రాగా 370 బేళ్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. వివిధ కారణాల వలన 58 బేళ్లు తిరస్కరించారు. అత్యల్ప ధర కిలో రూ.198.85 పలికింది. సరాసరి కిలో పొగాకు ధర రూ.197 పలికింది. 7 కంపెనీలు కొనుగోలు పాల్గొన్నాయి.

మండల సమావేశం వాయిదా

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

సంతనూతలపాడు మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా ప్రారంభించి వాయిదా వేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కేవలం పది నిమిషాలు జరిపి సమావేశాన్ని వాయిదా వేశారు. సమావేశంలో ఎంపిపి బి విజయ, ఎంపిడిఓ కే రాఘవేంద్ర కార్యాలయ ఏఓ డీఎస్‌వి ప్రసాద్ ఏఈలు రవిబాబు, వాలిబాబు, ఏపీఎం సుధాకరరావు, ఎంపిటిసిలు ఏ రాజకుమారి, కె వెంకటేశ్వర్లరావు, కె సుబ్బారావు, బి వెంకటకృష్ణారెడ్డి, సర్పంచులు బొడ్డ రామారావు, ఒ బలరామిరెడ్డి, ఎం విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ముస్లిం సంక్షేమ సంఘం గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇంకొల్లులో గోడ పత్రిక ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో ఇంకొల్లు మండల అధ్యక్షులు షేక్ రషీద్, పఠాన్ సుభాని ఖాన్, షేక్ సుభాని, షేక్ షబ్బీర్, షేక్ అబ్దుల్ రషీద్, షేక్ నజీర్, షేక్ సలాం, షేక్ మస్తాన్ వలి, షేక్ అనీఫ్, మరియు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ఇంకొల్లులో గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ముస్లిములు

డాక్యుమెంట్స్ పోయినవి.

ప్రకాశం జిల్లా, తాళ్లూరు మండలం, తూర్పు గంగవరం గ్రామ కాపురస్తురాలు యాదిక నాగమణి భర్త వెంకట్ రెడ్డి గారికి సంబంధించిన దస్తావేజు నెం: 829/2016 రు గల ఒరిజినల్ దస్తావేజులు పొదిలి ఆర్.టి.సి.బస్టాండ్ నందుపోయినవి. సదరు ఒరిజినల్ దస్తావేజులు దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు. యాదిక నాగమణి, సాయి బాలాజీ నగర్, పొదిలి, ప్రకాశం జిల్లా. సెల్ :9948091519

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఓ.ఎస్ నెం: 15/2019

దొడ్డాజి రంగనాయకులు .... వాది
మరియు
చెన్నప్రగడ పరిమళ .... ప్రతివాది

టు,
చెన్నప్రగడ పరిమళ, భర్త: రవికుమార్
నివాసం: చోళ్లవీడు గ్రామం మరియు పోస్టు,
రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది పైన తెలిపిన కోర్టు నందు మీపై తనకు రావాల్సిన బాకీ నిమిత్తం రాబట్టుకొనుటకు దావా దాఖలు చేయగా కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేదీ: 27-02-2023కి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేయగలరు. లేని యెడల మీ పరోక్షముంద దావాను తీర్మానం చేయదురని తెలుసుకోనేది.

(కోర్టు వారి అనుమతి మేరకు)
దొడ్డా సత్యనారాయణరెడ్డి
వాది తరపు న్యాయవాది,
మార్కాపురం.

అప్పీలు నోటీసు
ఒంగోలు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టు లో
ఏ.ఎస్. 115/2022

జె.వి.సుబ్బారావు మరియు ఇతరులు ....అప్పిలెంట్లు
మరియు
పి.శ్రీమన్నారాయణ (డైడ్)మరియు ఇతరులు
...రెస్పాండెంట్లు

టు,
(ఆర్2). పసుమర్తి అలివేలు మంగమ్మ
భర్త శ్రీమన్నారాయణ,లాయరుపేట, ఒంగోలు.

పై నెంబరు అప్పిలెంట్లు లోయరు కోర్టు డిక్రీ మరియు జడ్జిమెంట్లును రద్దు చేయమని అప్పీలు దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను జారీ కానందున కోర్టు వారు మీ నోటీసు నిమిత్తము తేది. 14-03-2023 కు వాయిదా వేసి యున్నారు. ఆ రోజు ఉదయం 10-30 ని.లకు మీరు స్వయంగా గానీ, మీ లాయరు ద్వారా గాని పై కోర్టు లో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేని యెడల అప్పీలు మీ పరోక్షంగా తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

వాయిదా:-14-03-2023 ఇట్లు
శ్రీ కరవది రాఘవరావు
పిటీషనరు తరపు న్యాయవాది
ఒంగోలు

నోటీసు
ఒంగోలు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టు లో
ఐ.ఏ. 1845/22
ఏ.ఎస్. 115/22

జె.వి.సుబ్బారావు మరియు ఇతరులు ....పిటీషనర్లు
మరియు
పి.శ్రీమన్నారాయణ (డైడ్)మరియు ఇతరులు
...రెస్పాండెంట్లు

టు,
(ఆర్2). పసుమర్తి అలివేలు మంగమ్మ
భర్త శ్రీమన్నారాయణ, లాయరుపేట, ఒంగోలు.

పై నెంబరు అప్పీలులో మీపై ఇంజక్షన్ కోరుచూ ఐఏ 1845/22 దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను జారీ కానందున కోర్టు వారు మీ నోటీసు నిమిత్తము తేది. 14-03-2023 కు వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10-30 ని.లకు మీరు స్వయంగా గానీ, మీ లాయరు ద్వారా గాని పై కోర్టు లో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేని యెడల పిటిషను మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

వాయిదా:-14-03-2023 ఇట్లు
శ్రీ కరవది రాఘవరావు
పిటీషనరు తరపు న్యాయవాది
ఒంగోలు

నోటీసు
ఒంగోలు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టు లో
ఐ.ఏ. 1846/22
ఏ.ఎస్. 115/22

జె.వి.సుబ్బారావు మరియు ఇతరులు ....పిటీషనర్లు
మరియు
పి.శ్రీమన్నారాయణ (డైడ్)మరియు ఇతరులు
...రెస్పాండెంట్లు

టు,
(ఆర్2). పసుమర్తి అలివేలు మంగమ్మ
భర్త శ్రీమన్నారాయణ, లాయరు పేట, ఒంగోలు.

పై నెంబరు అప్పీలులో మీపై ఉత్తర్వులు కోరుచూ ఐఏ 1846/22 దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను జారీ కానందున కోర్టు వారు మీ నోటీసు నిమిత్తము తేది. 14-03-2023కు వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10-30 ని.లకు మీరు స్వయంగా గానీ, మీ లాయరు ద్వారా గాని పై కోర్టు లో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేని యెడల పిటిషను మీ పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

వాయిదా:-14-03-2023 ఇట్లు
శ్రీ కరవది రాఘవరావు
పిటీషనరు తరపు న్యాయవాది
ఒంగోలు

నోటీసు
ఒంగోలు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టు లో
ఐ.ఏ. 1936/22
ఏ.ఎస్. 115/22

జె.వి సుబ్బారావు మరియు ఇతరులు ....పిటీషనర్లు
మరియు
పి.శ్రీమన్నారాయణ (డైడ్)మరియు ఇతరులు
...రెస్పాండెంట్లు

టు,
(ఆర్2). పసుమర్తి అలివేలు మంగమ్మ
భర్త శ్రీమన్నారాయణ,లాయరు పేట, ఒంగోలు.

పైనెంబరు అప్పీలులో మీపై మాండటరీ ఇంజక్షను కోరుచూ ఐఏ 1936/22 దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను జారీ కానందున కోర్టు వారు మీ నోటీసు నిమిత్తము తేది. 14-03-2023 కు వాయిదా వేసి యున్నారు. ఆ రోజు ఉదయం 10-30 ని.లకు మీరు స్వయంగా గానీ, మీ లాయరు ద్వారా గాని పై కోర్టు లో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేని యెడల పిటిషను మీ పరోక్షంగా తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

వాయిదా:-14-03-2023 ఇట్లు
శ్రీ కరవది రాఘవరావు
పిటీషనరు తరపు న్యాయవాది
ఒంగోలు

కారు బోల్తా.. యువకుడు మృతి

ప్రమాదం నుంచి బయటపడ్డ నలుగురు ● ప్రాణస్నేహితుడిని కోల్పోవడంతో కన్నీరు మున్నీరైన మిత్రులు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

కువైట్‌లో ఉద్యోగం వచ్చింది. కొద్ది రోజుల్లో విమానం ఎక్కి విధుల్లో చేరాలి. ఈ లోపు ప్రాణ స్నేహితుడు తన కాబో యే భార్యతో తిరుపతి దైవ దర్శనానికి వెళుతున్నానని, ఒకే ఊరిలో వున్న తన స్నేహితులను కూడా రమ్మని చెప్పడంతో వారంతా కలిసి తెలిసిన వారి కారు బాడుగకు తీసుకొని తిరుపతికి బయలుదేరారు. దైవదర్శనం పూర్తి చేసుకొని సంతోషంగా తిరిగి తమ స్వగ్రామం బయలు దేరారు. మార్గ మధ్యంలో కారు అదుపుతప్పి ప్రమాదానికి గురవ్వడంతో కారులో ముందు కూర్చుని ప్రయాణిస్తున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనతో స్నేహితులు తల్లడిల్లిపోయారు. అప్పటిదాక తమతో ఉన్న స్నేహితుడు ఇక ప్రాణాలతో లేడని తెలిసి కన్నీరు మున్నీరయ్యారు. ఈ ఘటన బాపట్ల జిల్లా మార్టూరు సమీపంలోని కోనంకి వద్ద శనివారం అర్ధరాత్రి దాటాక చోటు చేసుకుంది.

మార్టూరు ఎస్ఐ కోడూరు కమలాకర్, మృతుడి స్నేహితుల కథనం ప్రకారం.. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల కుమ్మరిపాలెం హైస్కూల్ సమీపంలో నివాసం ఉండే కన్నెబోయిన అవినాష్ మున్సిపల్ ఆఫీస్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. వివాహం నిశ్చయం కావడంతో తన కాబోయే భార్యతో తిరుపతి దైవదర్శనానికి తన ప్రాణ స్నేహితులైన షేక్ మహమ్మద్ లతీఫ్(24), నల్లబోతుల సురేష్ గోపి, ఎలగల నరేంద్ర యాదవ్‌తో కలిసి దైవదర్శనం చేసుకొని తిరిగి తమ స్వగ్రామం బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న కారు మార్టూరు సమీపంలోని కోనంకి హెచ్‌పి పెట్రోల్ బంక్ దాటగానే ఒక్క సారిగా ముందు టైరు పంచరవ్వడంతో అదుపుతప్పిన కారు వీరి ముందు ప్రయాణిస్తున్న లారీని ఢీకొట్టి అనంతరం రోడ్డు పక్కనే ఉన్న డివైడర్ గ్రిల్స్‌ని ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారు ముందు కూర్చుని ఉన్న లతీఫ్ తలకి ఇనుప గ్రిల్ బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కారు నడుపుతున్న నరేంద్ర, వెనుక కూర్చున్న మిగతా ముగ్గురు స్వల్ప గాయాల తో బయటపడ్డారు. క్షణాల్లో జరిగిన ప్రమాదంతో కారులోని వ్యక్తుల ఆర్తనాదాలు మిన్నంటాయి. అర్ధరాత్రి వేళ వెనుక వస్తున్న వాహన దారులు ప్రమాదాన్ని గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటన స్థలానికి చేరుకొన్న ఎస్ఐ కమలాకర్ తన సిబ్బందితో క్షతగాత్రులను కారులోంచి బయ టకు తీయించి 108 వాహనంలో మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతదేహానికి పోలీసులు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

బోల్తా పడిన కారును పరిశీలిస్తున్న పోలీసులు

మృతి చెందిన లతీఫ్

తల్లడిల్లిన స్నేహితులు

వారంతా ప్రాణ స్నేహితులు. తిరుపతి వెళ్లి మొక్కు తీర్చుకొని వస్తామని వెళ్లిన వారిలో లతీఫ్ కారు ప్రమాదంలో మృతి చెందడంతో పిడుగురాళ్లలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఉద్యోగం రావడంతో కువైట్ వెళుతున్నాని సంతోషంగా చెప్పిన లతీఫ్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో పిడుగురాళ్ల నుంచి స్నేహితులు పెద్దఎత్తున మార్టూరు ప్రభుత్వ వైద్యశాల వద్దకు చేరుకొని విలపించడం పలువురిని కలిచివేసింది.

డీఎస్సీ కోచింగ్ విద్యార్థి మృతి

ప్రజాశక్తి-కనిగిరి

డీఎస్సీ కోచింగ్ విద్యార్థి మృతి చెందిన సంఘటన శుక్రవారంరాత్రి వెలుగులోకి వచ్చింది. బాపట్ల జిల్లా జె పంగులూరు మండలం అలవల పాడుకు చెందిన నూతలపాటి సురేష్(40) కనిగిరిలో డీఎస్సీ కోచింగ్ తీసుకుంటున్నాడు. కనిగిరి పట్టణంలోని స్థానిక వెంకటేశ్వర థియేటర్ సమీపంలో ఓ ఇంటిలోని మేడపై గదిలో అద్దెకు ఉంటూ కోచింగ్‌కు వెళ్తున్నాడు. విద్యార్థి నివసిస్తున్న గది నుంచి దుర్వాసన వస్తుండటంతోపాటు కొద్దిరోజులుగా విద్యార్థి బయటకు రాకపోవటంతో స్థానికులు పోలీసుల కు, తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తల్లితండ్రులు కనిగిరికి చేరుకోగా పోలీసులు శనివారం ఉదయం విద్యార్థి ఉంటున్న గది తలుపు గడియ పగలగొట్టి చూడగా నిద్రలోనే విద్యార్థి మృతి చెందినట్లు గుర్తించారు. అప్పటికే మృతదేహం బాగా కుళ్లిపోయి ఉన్నట్లు గుర్తించారు. చేతికి అందివచ్చిన కుమారుడు ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం కోసం కోచింగ్‌కు వచ్చి మృతిచెందటంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసి విద్యార్థి ఎలా మృతి చెందాడు అనే కోణంలో విచారిస్తున్నారు.

గంజాయి విక్రయాలకు పాల్పడితే చర్యలు: సీఐ

ముగ్గురు అరెస్ట్, 240 గ్రాముల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-చీరాల

పోలీసులు గంజాయి రవాణాను అడ్డుకునేందుకు ఎంత పకడ్బందీగా చర్యలు చేపట్టిన పట్టణంలోనికి గంజాయి ప్రవేశిస్తుంది. ఈ తరుణంలో రోశయ్య కాలనీలో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయాలు జరుగు తున్నాయని, అందిన గోప్యమైన సమాచారం మేరకు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పి శ్రీకాంత్ సూచనల మేరకు చీరాల టూ టౌన్ సిఐ జి సోమశేఖర్ పోలీసు సిబ్బందితో కలిసి రోశయ్య కాలనీలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీ సమయంలో అక్కడ అనుమానాస్పదంగా ఉన్నటువంటి ముగ్గురు వ్యక్తులను గమనించి విచారించగా గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. గంజాయి విక్రయిస్తున్న దేవర లక్ష్మీనారాయణ, దేవర రవి, దేవర సింధుజ, ముగ్గురు రోశయ్య కాలనీకి చెందిన వ్యక్తులు అని వారి వద్ద సుమారు 240 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నా మన్నారు. ఈ విషయంపై సిఐ సోమశేఖర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ సోమశేఖర్

గంజాయి రవాణాకు విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రోశయ్య కాలనీలో గంజాయిని పొట్లాలుగా కట్టి వాటిని యువతకు అమ్ముటకు సిద్ధంగా ఉంచినట్లు గుర్తించామని గంజాయిని కలిగి ఉండడం చట్టరీత్యా తీవ్రమైన నేరంగా పరిగణించి వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. అనంతరం వారిని రిమాండ్‌కు పంపించారు. అయితే ఈ కేసులో ప్రతిభ కనబరిచిన చీరాల టూ టౌన్ సీఐ జి సోమశేఖర్, ఎస్ఐ చంద్రావతి, హెడ్ కానిస్టేబుల్ శివ ప్రసాద్, కానిస్టేబుల్స్ మహ్మద్ బాషా, పిసి సుబ్బారావు, మహిళా కానిస్టేబుల్ మార్తమ్మలను బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తమిళనాడుకు చెందినవాడిగా గుర్తింపు

ప్రజాశక్తి-పొదిలి

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. మండలంలోని కంబాలపాడు గ్రామ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఒంగోలు-నంద్యాల రాష్ట్ర రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో చీమకుర్తిలో నివాసముంటున్న తమిళనాడుకు చెందిన కృష్ణా వెంకటేశ్వర్లు(50) గత కొంత కాలంగా చీమకుర్తి కేంద్రంగా తాత్కాలిక నివాసం ఏర్పరచుకొని గ్రానైట్ క్వారీల్లో పని చేస్తున్నారు. వెంకటేశ్వర్లు కనిగిరిలోని పలు గ్రానైట్ క్వారీలలో రాయి కటింగ్ మేస్త్రిగా పని చేస్తూ అక్కడ ఉంటున్నాడు. వారానికి ఒకసారి తన కుటుంబసభ్యులు ఉన్న చీమకుర్తి వెళ్లి వస్తుండేవాడు. ఈ క్రమంలో వెంకటేశ్వర్లు శుక్రవారం రాత్రి కనిగిరిలో విధులు ముగించుకుని తన మోటారు సైకిల్‌పై చీమకుర్తి వెళ్తుండగా కంబాలపాడు విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ సంఘటనలో వెంకటేశ్వర్లు రహదారిపై పడిపోగా తలకు బలమైన గాయమైంది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. శుక్రవారం రాత్రి మృతదేహాన్ని పొదిలి పోలీసులు స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. శనివారం పంచనామా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ సంఘటనపై పొదిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

22 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 22 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు దర్శి డీఎస్పీ యు నారాయణస్వామి రెడ్డి శనివారం తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి మాట్లాడుతూ కొనకనమిట్ల మండలం వాగుమడుగు గ్రామానికి చెందిన జాజం బుజ్జి పలు వ్యసనాలకు బానిసై గిద్దలూరు, కొమరోలు, నల్గొండ, కడప పలు ప్రాంతాల నుంచి ద్విచక్ర వాహనాలను దొంగిలించి అమ్మేవాడన్నారు. జాజం బుజ్జిపై అనుమానం రావడంతో అతనిని విచారించగా దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ వాహనాల విలువ సుమారు రూ.14 లక్షలు ఉంటుందని ఆయన తెలిపారు. నిందితుడు జాజం బుజ్జిని ఆదివారం పొదిలి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వాహనాలను స్వాధీనం చేసుకోవడానికి విశేషంగా కృషి చేసిన కొనకనమిట్ల ఎస్ఐ కె దీపిక, పొదిలి సిఐ సుధాకర్‌రావు, పోలీసు సిబ్బందిని ఎస్పీ మల్లికగర్గ్ అభినందించినట్లు ఆయన తెలిపారు. వీరికి త్వరలో ఎస్పీ చేతుల మీదుగా అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. రికార్డులు లేని వాహనాలను, కొత్త వ్యక్తుల నుంచి తక్కువ ధరకు వాహనాలను కొనుగోలు చేయవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల ఎస్ఐ కె దీపిక, పొదిలి సిఐ సుధాకర్‌రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న పోలీసులు

పాము కాటుకు మహిళ మృతి

ప్రజాశక్తి-పర్చూరు

పాము కాటుకు ఓ మహిళ మృతి చెందిన సంఘటన పర్చూరు మండలంలోని కొమర్నేనివారి పాలెంలో జరిగింది. ఎస్సీ కాలనీకి చెందిన ఎండేటి వెంకటేశ్వరమ్మ(40)ను ఇంటి వద్ద పాము కరిచింది. కుటుంబ సభ్యులు ఆమెను పర్చూరు తీసుకువచ్చి నాటు వైద్యం చేయించారు. వైద్యం వికటించటంతో మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

చోరీ కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-దరిశి

తాళ్లూరు శివాలయం గుడిలో రూ.20 వేలు విలువైన రాతి వినాయకస్వామి విగ్రహం దొంగతనం కేసులో ఆరుగురిని అరెస్టు చేసినట్లు డిఎస్‌పి వి నారాయణస్వామిరెడ్డి తెలిపారు. తాళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తాళ్ళూరు గ్రామంలోని శివాలయం గుడిలో ఉన్న రాతివినాయకస్వామి విగ్రహం గత నెల 7వ తేదీన రాత్రి దొంగలించినట్లు 8వ తేదీన పూజారి బెల్లంకొండ సాయికుమార్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ముద్దాయిలు పూరిమెట్ల గోపాలకృష్ణ, పూరిమిట్ల వెంకటేశ్వర్లు, షేక్ హుస్సేన్, కొలంకలూరు సుబ్బయ్య, వల్లూరు నాగాంజనేయులు, షేక్ అబ్దుల్‌బాషా, ముద్దాయిలు మండలంలో తూర్పు గంగవరంలోని గుంటిగంగ వద్ద అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు ఆరుగురు ముద్దాయిలు వినాయక విగ్రహంలో వజ్రాలు, బంగారం ఉంటుందని సమాచారంతో దొంగిలించి దానిని బలేరా వాహనంలో గుండ్లకమ్మ వద్దకు తీసుకెళ్లి పగలగొట్టి చూడగా అందులో ఏమి లేవని ముద్దాయిలు చెప్పినట్లు ఆయన తెలిపారు. బలేరా వాహనాన్ని, మోటారు, సుత్తి, వలిని స్వాధీనపరచుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేసును చేదించడంలో కృషి చేసిన దరిశి సిఐ రామకోటయ్యను, తాళ్ళూరు ఎస్ఐ ప్రేమ్‌కుమార్, కానిస్టేబుల్స్ రాములు, శేషగిరి, విజయలను ఎస్‌పి మల్లికాగార్గే అభినందించినట్లుగా డిఎస్‌పి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రామకోటయ్య, ఎస్ఐ ప్రేమ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్చూరులో కూలీలకు అవగాహన

ప్రజాశక్తి-పర్చూరు

నోయాక్సిడెంట్ డే సందర్భంగా రైతు కూలీలకు పర్చూరు ఎస్ఐ ఎన్ చెంచుప్రసాద్ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రతి శనివారం అవగాహన కల్పిస్తున్నామని, పరిమితికి మించి ఆటోల్లో మరియు వాహనాల్లో ఎక్కుతున్న వాహనాలు ఆపి వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఘంటసాల జీవిత విశేషాలపై ప్రసంగం

ప్రజాశక్తి-అద్దంకి

పట్టణంలోని కేర్ అండ్ క్యూర్ హోమియో స్టోర్స్ ఆవరణలో వినుకొండ శివరామయ్య స్మారక కళా వేదికపై ప్రతిభామూర్తులు కార్యక్రమం శనివారం జరిగింది. ఇందులో గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు గూర్చి సినీ విశ్లేషకులు అన్నమనేని వెంకట్రావు, నటుడు రచయిత మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి గూర్చి ప్రముఖ పద్యకవి చెన్నుపాటి రామాంజనేయులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గాడేపల్లి దివాకర్ దత్తు, డివిఎం సత్యనారాయణ, అద్దంకి లెవి ప్రసాద్, మన్నెంతి మూర్తులు, వారణాసి రఘురాం శర్మ, ఎస్వె కాశీం, మహమ్మద్ రఫీ, కూరపాటి రామకోటేశ్వరరావు, మువ్వ ప్రసాద్, కొల్లా భువనేశ్వరి, మస్తాన్ మాస్టర్, చందలూరు నారాయణరావు, తాళ్లూరి నాగేశ్వరరావు, ఆర్‌వి రాఘవరావు, శివరామయ్య కూతుర్లు, అల్లుళ్లు తదితర సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

పెదగోగులపల్లిలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలంలోని పెదగోగులపల్లిలో 'ఇదేం ఖర్మ' కార్యక్రమాన్ని టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియం నారాయణ, పునుగుపాటి రవికుమార్, గుడిపాటి పెద్దన్న, పునుగుపాటి వెంకటేశ్వర్లు, కంచర్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో మిర్చి ధర పతనం

వెంటాడుతున్న కూలీల కొరత

ప్రజాశక్తి-పర్చూరు

గత సంవత్సరం మిర్చిపై గిట్టుబాటు ధర ఉండటంతో ఈ ఏడాది మిర్చి పంట సాగు చేసేందుకు ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపారు. పర్చూరు వ్యవసాయ డివిజన్‌లో ఈ ఏడాది సుమారు 20 వేల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. పంట సాగు మొదట్లోనే ప్రతికూల పరిస్థితులు మొదలయ్యాయి. ముందు వర్షాభావ పరిస్థితులు కొనసాగాయి. అనంతరం అధిక వర్షాలకు పైర్లు దెబ్బతిన్నాయి. కొన్ని వందల ఎకరాల్లో మొక్కలు ఉరకెత్తాయి. అలాంటి పంట చేలల్లో రైతులు కొన్ని కష్టనష్టాలకు ఓర్చి మళ్లీ మిర్చి సాగు చేశారు. దీనివల్ల ఖర్చు విపరీతంగా పెరిగింది. చీడపీడల బెడద లేదనుకుంటున్న సమయంలో నల్లి తెగులు బారిన పడింది. దీనికి తోడు రసం పీల్చే పురుగుల దాడి ఎక్కువైంది. డిశంబరు 15 నుంచి తీవ్ర మంచు ప్రభావంతో కొంతమేర పూతరాలింది. ప్రస్తుతం ముదురు చేలల్లో కోతలు కోస్తున్నారు. దిగుబడులు అంతంతమాత్రంగా ఉన్నాయి. ప్రస్తుతం మిర్చి కోతలు ప్రారంభం కాగా కూలీల కొరత వెంటాడుతోంది. సాగు తొలి రోజుల్లోనే పురుగు మందులు, కలుపుతీతకు రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో ఖర్చులు అధికమయ్యాయి. కొంతమేర కూలీల కొరత

పర్చూరు ప్రాంతంలో కల్లాల్లో ఉన్న మిర్చి

లేకుండా సాగింది. మిర్చి కోతలు కీలక దశ. అదునులో కాయలకోత జరగాలి. ఉపాధి హామీ పనులు జరుగుతుండటంతో కూలీల కొరత ఉందని రైతులు చెబుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే కూలీలకు రూ.350తో పాటు రవాణా ఖర్చులు కూడా ఇవ్వాల్సి వస్తుందని మొత్తం రూ.400 వరకు ఒక్కో కూలికి ఖర్చవుతుందన్నారు. అయినప్పటికీ కూలీల కొరత వేధిస్తూనే ఉంది. దీంతో ఎక్కువ మంది రైతులు ఇతర ప్రాంతాల నుంచి ముఠాలను తెచ్చుకుంటున్నారు. వారికి ఉండేందుకు ఆవాసం ఏర్పాటు చేయటం కష్టతరంగా ఉందని చెబుతున్నారు. మిర్చి గత సంవత్సరం ఎకరాకు 20 నుంచి 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ధర కూడా ఆశించినంతగా ఉంది. ప్రస్తుతం కోతల తీరు చూస్తుంటే ఎకరానికి 15 నుంచి 20 క్వింటాళ్లు వచ్చే పరిస్థితి నెలకొంది. గత ఏడాది తేజ, 5531 తదితర రకాలకు క్వింటాకు రూ.25 వేల వరకు ధర పలికింది. నాటు రకానికి కూడా మంచి రేటు పలికింది. ఇక బేడిగ రకానికి వీటన్నింటికన్నా అదనంగా రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు లభించింది. ప్రస్తుతం తేజ, 5531 రకానికి క్వింటా రూ.16,500 నుంచి రూ.18,000 వరకు మాత్రమే ధర ఉంది. బేడిగ గత సంవత్సరంతో పోలిస్తే క్వింటాకు రూ.10 వేల తక్కువ ధర పలుకుతోంది. క్వింటా రూ.25 వేలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని రైతుసంఘం బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు బండి శంకరయ్య కోరుతున్నారు. గుంటూరు యార్డు మిర్చి యార్డు అమ్మకాలకు పెట్టింది పేరు అని, రకాన్ని బట్టి రూ.25 వేలకు తగ్గకుండా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని శంకరయ్య డిమాండ్ చేశారు. లేకుంటే ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రైవేటు వ్యాపారులు ధరలను తగ్గిస్తున్నారని, ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టి మద్దతు ధర వచ్చేలా చూడాలని ఆయన కోరారు.

రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

మానవత్వానికి నిదర్శనం 'రక్తదానం'

ప్రజాశక్తి-బాపట్ల

రక్తదానం మానవత్వానికి నిదర్శనమని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ వి శ్రీనివాసరావు అన్నారు. శనివారం బాపట్ల వ్యవసాయ కళాశాలలోని బివి నాథ్ ఆడిటోరియంలో నిర్వహించిన జాతీయ సేవా పథకంలో భాగంగా బాపట్ల, రేపల్లె రెడ్‌క్రాస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలో రక్తదానం అత్యున్నతమైంది. ఆపత్కాలంలో సాటి మనిషికి రక్తాన్ని దానం చేయడం ద్వారా నిండు ప్రాణాన్ని నిలబెడుతుందన్నారు. రక్తదానం ఒక సేవా భావంగా ప్రతి విద్యార్థి బాధ్యతగా భావించాలన్నారు. బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి బిఎస్ నారాయణ భట్టు రక్తదాన ఆవశ్యకతను విద్యార్థులకు వివరణాత్మకంగా తెలియజేశారు. కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 165 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థుల రక్త నమూనాలను పరీక్షించి 65 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్లు ఎం శ్రీనివాసరావు, ఎం సునీల్‌కుమార్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు వి ప్రసన్న కుమారి, వి జ్యోతి, ఐ ఉషారాణి, ఆర్ బాల మురళీధర్ నాయక్, ఎం రవిబాబు, బి విజయాభినందన, కె హేమ, డాక్టర్ ఎం రమాదేవి, కళాశాల వైద్యురాలు కె జ్యోతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

పెట్రోలు శ్యాంపిల్ పరిశీలిస్తున్న తహశీల్దార్

భట్టిప్రోలులో పెట్రోలు బంక్‌ల పరిశీలన

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలులో శనివారం మండల తహసీల్దార్ ఎంఎల్ శ్రావణ్ కుమార్ పెట్రోలు బంక్‌లను పరిశీలించారు. అద్దేపల్లి వద్ద ఉన్న హెచ్‌పి బంక్‌లో పెట్రోలు శ్యాంపిల్ తనిఖీ చేశారు. అలాగే రికార్డులు పరిశీలించి బంక్ నియమ నిబంధనలు, వినియోగదారులకు అందిస్తున్న సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. నిర్వాహకులు వినియోగదారుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. ఈయన వెంట ఆర్ఐ, శివరామకృష్ణ, విఆర్ఒ రత్నాకర్ తదితరులు ఉన్నారు.

ఇంటర్ ప్రయోగ పరీక్షలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-బాపట్ల

జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ ఏడాది సైన్స్ ప్రయోగ పరీక్షలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయని, జిల్లా ఇంటర్ వృత్తి విద్యాశాఖ అధికారి కెఆంజనేయులు శనివారం విలేకరులకు తెలిపారు. జిల్లాలో 48 కేంద్రాల్లో 8251 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరౌతారన్నారు. పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లూ చేశామన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు పరీక్ష ప్రారంభ సమయానికి అరగంట ముందుగా హాజరు కావాలన్నారు. ఈసారి ఏ కళాశాల విద్యార్థులు ఆకళాశాలలోనే ఈ ప్రయోగ పరీక్షలు రాసే విధంగా జిల్లాలో ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు పరిశీలకులుగా ప్రైవేటు కళాశాలల పరిశీలకులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులను నియమించామన్నారు. జిల్లా కలెక్టర్, ఆర్‌జెడి, పరీక్షల కేంద్రాలను పర్యవేక్షిస్తారు. ప్రాక్టికల్ పరీక్షల్లో ఎక్కడైనా లోపాలు జరిగితే కళాశాల యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

పండ్లపై రసాయనాలు కలిపితే చర్యలు

ప్రజాశక్తి-చీరాల

అరటికాయలతో పాటు ఇతర పండ్లపై కృత్రిమ రసాయనాలు కలిపితే చర్యలు తప్పవని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కెవీ సుబ్బారావు అన్నారు. శనివారం పట్టణంలోని పండ్ల మార్కెట్లో పలు దుకాణాలను ఆయన సిబ్బందితో కలసి తనిఖీలు నిర్వహించారు. పలు కాలపండ్లను క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ.. సహజ సిద్ధంగా పండిన పండ్లను మాత్రమే ప్రజలకు విక్రయించాలన్నారు. ప్రజలకు అనారోగ్యాన్ని కలిగించే విధంగా రసాయన మందులను పిచికారీ చేసి విక్రయిస్తే వారిని ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. కొన్ని పండ్లను, అరటికాయలను శాంపిల్స్ తీసుకుని హైదరాబాద్. ల్యాబుకు పంపుతామన్నారు. తదుపరి వచ్చిన నివేదిక ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

అరటిపండ్ల దుకాణాన్ని పరిశీలిస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు

వేటపాలెంలో మెగా మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి-వేటపాలెం

మండలంలోని రామన్నపేట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు వేటపాలెం జడ్పీటీసీ శ్రీమతి బండ్ల తిరుమలాదేవి విద్యా కమిటీ చైర్మన్ గుత్తి దేవకి నందనరావు ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ లినెక్ట్ జనరేషన్ ఆఫ్ ఆర్గనైజేషన్‌లి స్వచ్ఛంద సేవా సంస్థ వారు శనివారం మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ముందుగా వేటపాలెం ఎంఈఓ జెవి సుబ్బయ్య కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సాంబశివరావు ఎండి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎస్‌కె నాగూర్ బాబు ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ కంటి వైద్యుని నిపుణులు డాక్టర్ నాగరాజు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జనరల్ వైద్యం నిమిత్తం 240 మంది కీళ్లనొప్పులు, బీపీ, షుగర్ పేషెంట్స్ 120 మంది స్కూలు విద్యార్థులు 70 మంది కళ్లజోళ్లు, 83 మందికి, కంటి ఆపరేషన్ 10 మందికి నిర్ణయించడం జరిగిన శిబిరానికి వచ్చిన ప్రతి పేషెంట్‌కు సంస్థ ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదే విధంగా ఆపరేషన్ ఉచితంగా చేస్తామని సంస్థ వారు తెలియజేశారు. వైద్యశాలకు వచ్చే పేషెంట్ యొక్క ఖర్చులు మొత్తం తామే భరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం కర్ణ వీరప్రసాద్, కోడె రంగారావు, గాంధీజీ, స్కూల్ కమిటీ చైర్మన్ గుత్తి దేవకినందన్‌రావు గారు దగ్గరుండి మెడికల్ క్యాంపునకు సహాయ సహకారాలు అందించారు. వేటపాలెం ఎంఈఓం, జెడ్పిటిసి బండ్ల తిరుమలా దేవి, బాపట్ల జిల్లా సంక్షేమ సంఘం, దేవల మనో బ్రహ్మ దేవంగా సంక్షేమ సంఘం పెద్దలు సత్రం మల్లేశ్వరరావు, గుత్తి విశ్వేశ్వరరావు, కర్ణ లక్ష రావు, బట్ట మోహన్‌రావు, కుర్మా రాహుల్, బండ్ల బాబు యారాసు అరుణ్‌బాబు, బండ్ల శరత్‌బాబు, బుసం శ్రీనివాసరావు, మాచర్ల బ్రహ్మం, గుంటూరు బ్రహ్మం, చల్లా విజయ్, వార్డు మెంబర్ బులసల రామలక్ష్మి, బండ్ల విజయ, గుమ్మడి సుశీల పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు

డాక్టర్ రమాదేవిని సత్కరిస్తున్న కళాశాల సిబ్బంది

ఎన్ఆర్ఐ డాక్టర్ రమాదేవికి సన్మానం

ప్రజాశక్తి-నగరం

మండల కేంద్రమైన నగరంలో వెలగపూడి రామకృష్ణ కళాశాలకు ఇతోధికంగా సాయమందించిన అమెరికాలో వైద్యవృత్తిలో ఉన్న డాక్టర్ దేవభక్తుని రమాదేవికి శనివారం సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించారు. హరికృష్ణ మాట్లాడుతూ సేవా దృక్పథంతో జీవిస్తున్న ఇలాంటి వాళ్ల సమాజానికి ఆదర్శప్రాయులని కొనియాడారు. గ్రామీణ ప్రాంతంలోని ఈ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కళాశాలకు రూ.30 లక్షల మేర వివిధ రూపాల్లో సాయమందించిన డాక్టర్ రమాదేవికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న డాక్టర్ రమాదేవి అభినందనీయులని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ నారాయణ మాట్లాడుతూ కళాశాల పట్ల, ఆమెకున్న ఆప్యాయతకు, అనురాగానికి ధన్యవాదాలు తెలిపారు. నగరం మండలం సజ్జావారిపాలెంనకు చెందిన రమాదేవి తన ప్రాంతంలోని ఈ కళాశాలకు సాయమందించడం ముదావహమని అన్నారు. పరిపాలన అధికారి సుధాకర్‌రావు మాట్లాడుతూ రమాదేవి లాంటి వ్యక్తులు సమాజాభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. అధికారి డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ రమాదేవి సేవలు ప్రశంసనీయమని అన్నారు. సన్మాన గ్రహీత డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ ఈ కళాశాలను ఇంకా అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. కళాశాలకు ఎంతో కొంత సేవ చేయాలనే దృక్పథంతో ఉన్నట్లు తెలిపారు. కళాశాల తెలుగు శాఖాధిపతి లైబ్రరీ శ్రీనివాసరావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సమావేశం

ప్రజాశక్తి-పంగులూరు

జే పంగులూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం సాదాసీదాగా జరిగింది. ఎంపీడీవో రమణమూర్తి ఆధ్వర్యంలో, ఎంపీపీ తేళ్ల నాగమ్మ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఆర్థికపరమైన విషయాలు చర్చించకుండా, సాధారణ విషయాలు మాత్రమే చర్చకు తీసుకురావాలని సభ్యులను కోరారు. ఏఒ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో 20 వేల ఎకరాలు పంట నమోదు చేశామని, రబీలో 10,600 ఎకరాలు నమోదు చేయడం జరిగిందని, ఈనెల 28వ తేదీ ఈ క్రాప్ యాప్ క్లోజ్ అవుతున్నందున ఈ క్రాప్‌లో నమోదు చేయించుకొని రైతులు నమోదు చేయించుకోవాలని రైతులను కోరారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శివయ్య మాట్లాడుతూ ప్రతిరోజు బ్లీచింగ్ కలిపిన తర్వాతే తాగునీరు సరఫరా చేయాలని, 100 గ్రాముల బ్లీచింగ్ 1000 లీటర్లలో కలపాలని, బ్లీచింగ్ కలిపిన తేదీ, ట్యాంక్ కడిగిన తేదీ రికార్డు చేయాలని, వారానికి రెండుసార్లు నీటి నాణ్యతను పరిశీలించి, ఆన్‌లైన్లో నమోదు చేయాలని సిబ్బందికి తెలిపారు. ఆరోగ్యశాఖ సమీక్షలో డాక్టర్ శివ చెన్నయ్య మాట్లాడుతూ పిల్లలలో రక్తహీనత పరీక్షలు 258 మందికి చేశామని, అందులో 9 మంది రక్తహీనత బాధపడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిని వెంకటసుబ్బారావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాసిం, అధికారులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పూడికతీత పనుల తనిఖీ

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలోని తలకొండపాడు గ్రామ పంచాయతీలోని చిలుకూరువారిపల్లిలో చేపట్టిన చెక్‌డ్యామ్ పూడికతీత పనులను ఎంపిడిఓ డివి.రమణారెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న దష్ట్యా ఉదయం 6 గంటలకే ఉపాధి పనులకు రావాలని, కనీసం 4 గంటలు పని చేసి రూ.257లు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎపిఓ గడ్డం రాంబాబు, టెక్నికల్ అసిస్టెంట్ జె.సలీంబి, క్షేత్ర సహాయకుడు ఎ.పార్వతమ్మ పాల్గొన్నారు.

26 బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రంలో శనివారం నాడు అమ్మకానికి వచ్చిన పొగాకు బేళ్లు 109 ఉన్నాయని వేలం నిర్వహణాదికారి ఎస్.రామారావు తెలిపారు. వేలం కేంద్రానికి జువ్విగుంట గ్రామానికి చెందిన రైతులు 109 పొగాకు బేళ్లను తేగా 26 బేళ్లు వివిధ కారణాలతో ఇంటికి తిరుగుముఖం పట్టాయి.

అరుణ జోలికొస్తే అంతు తేలుస్తాం.!

పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ వెంకయ్య

ప్రజాశక్తి-టంగుటూరు

కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డపాటి అరుణపై దాడి అమానుషమని, ఎవరైనా సరే ఇకపై అరుణ జోలికొస్తే వారి అంతు తేలుస్తామని పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య తీవ్రస్థాయిలో హెచ్చరించారు. టంగుటూరులో గత గురువారం బొడ్డపాటి అరుణ నివాసం వద్ద జరిగిన సంఘటన అందరికీ విదితమే.. ఈ నేపథ్యంలో శనివారం పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య నాయకులతో కలిసి టంగుటూరుకు విచ్చేసి బొడ్డపాటి అరుణ, తేళ్ల డేవిడ్‌లను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 2019 సాధారణ ఎన్నికలలో ఎవరు పార్టీకి పనిచేశారో అందరికీ తెలుసని, అలాంటి వారిని ప్రస్తుత ఇంచార్జ్ ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నాడని విమర్శించారు. టంగుటూరులో జరిగిన దాడి సంఘటనను మాజీ మంత్రి బాలినేని, ఎంపీ మాగుంట, వైవి సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డిలతో పాటు ఇతర పార్టీ పెద్దలందరి దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి ఇక్కడి పరిస్థితి పూర్తిగా తెలుసునని, ఈ సంఘటనను సీఎం జగన్మోహన్‌రెడ్డి దష్టికి తీసుకెళ్లి పరిస్థితులపై విచారించి బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని తమకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అధిష్టానం నిర్ణయం మేరకు మాత్రమే అందరూ పని చేయాలని, పార్టీ క్రమశిక్షణను ఎవరు ఉల్లంఘించినా కఠిన చర్యలు ఉంటాయని డాక్టర్ మాదాసి వెంకయ్య హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డపాటి అరుణ, నాయకులు బొట్లా రామారావు, మన్నం హరిబాబు, నీరుకొండ సింగయ్య, వైస్ ఎంపీపీ రావెళ్ల ప్రదీప్, వల్లంరెడ్డి రమణారెడ్డి, దావులూరి సునీల్, ఏకా ప్రభాకర్ రావు, బొడ్డు శ్రీనివాసరావు, బొక్కిసం ఉపేంద్ర, కొర్రకూటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాదాసి వెంకయ్య

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ జోత్న్స

మహిళల కోసం మెడికల్ ప్యాకేజీ

ప్రజాశక్తి-ఒంగోలు

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ జోత్న్స ఆధ్వర్యంలో బీద, బడుగు మహిళల కోసం మెడికల్ ప్యాకేజీ విడుదల చేసినట్లు ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చవల తెలిపారు. స్థానిక ఉపాస్ హాస్పిటల్‌లో మెడికల్ ప్యాకేజీకి సంబంధించిన బ్రోచర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గైనకాలజిస్ట్ డాక్టర్ జ్యోత్న్స మాట్లాడుతూ ఈ మెడికల్ ప్యాకేజీ ఫిబ్రవరి 27 నుంచి మార్చి 27 వరకు ఉంటుందన్నారు. ఉచిత ఓ.పి మరియు నిర్ణీత పరీక్షలపై 50 శాతం రాయితీ ఇస్తామన్నారు. ఈ మెడికల్ ప్యాకేజీలో సాధారణ కాన్పులకు కేవలం రూ.10 వేలు, కోత ఆపరేషన్లకు కేవలం రూ.15 వేలు.. మందుల ఖర్చుతో కలిపి వైద్యం అందిస్తామన్నారు. గర్భసంచి తొలగించు కోత ఆపరేషన్ కేవలం రూ.20 వేలతో.. కోత లేకుండా లేపరోస్కోపి వైద్య విధానంతో రూ.25 వేలతో మెడిసిన్ ఖర్చులతో కలిపి వైద్యసేవలు అందించనున్నట్లు హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ ఉమాపతి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

రిటైర్డ్ ఎంఇఒ ప్రసాదరావు మృతి

ప్రజాశక్తి-ముండ్లమూరు

ప్రసాదరావు (ఫైల్)

మండలంలోని ముండ్లమూరు గ్రామ పంచాయతీ పరిధిలోని వేంపాడు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ వి.ప్రసాదరావు(67) శనివారం మృతిచెందాడు. ఈయన వివిధ మండలాలలో ఎంఈఓగా పనిచేసి 2004 సంవత్సరంలో ఉద్యోగ విరమణ చేశారు. ఈయన ప్రస్తుతం ఒంగోలులో నివాసముంటున్నారు. అనారోగ్యంతో మృతిచెందారు. ఈయనకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు కలరు. ప్రసాదరావు మృతికి వేంపాడు గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్ఎం లింగమూర్తి నివాళులర్పించి.. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

యువతలో నాయకత్వ లక్షణాలు పెరగాలి

బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-బాపట్ల

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

సమాజ శ్రేయస్సుకు దేశ భవిష్యత్తుకు యువతలో నాయకత్వ లక్షణాలు పెరగాలని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో భారత ప్రభుత్వ కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్ర, గుంటూరు ఆద్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ సమావేశానికి ముప్పలనేని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా జి 20 ప్రెసిడెన్సీకి సంబంధించి ఒకే భూమి ఒకే కుటుంబం ఒకటే భవిష్యత్తు అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వై 20 ప్రాముఖ్యత, మిషన్ లైఫ్ ప్రాముఖ్యత ఇంటర్నేషనల్ ఇయర్ అఫ్ మిల్లెట్స్ 2023 వంటి అంశాలపై విస్తృతం గా జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్లో చర్చించి చిరుధాన్యాల ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. యువ శక్తి ని రాజకీయాల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశ నిర్మాణానికి ఉపయోగిస్తే దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలుస్తోందన్నారు. కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్ర గుంటూరు కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్ర గుంటూరు జిల్లా యువ అధికారిణి కిరణ్మయి దేవిరెడ్డి అధ్యక్షత వహించారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ నవ భారత నిర్మాణానికి యువత సహకారం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ గొల్లపూడి శ్రీనివాసరరావు, శ్రావణ్ ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్. శ్రావణ్ కుమార్ , టి సాయి లక్ష్మి, సి వి లక్ష్మి ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

యుటిఎఫ్ పిలుపు

ప్రజాశక్తి-పొదిలి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పి.బాబురెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డిని గెలిపించుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పొదిలి యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి పి.బాలవెంకటేశ్వర్లు అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రసాద్ మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ ప్రకటన చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని, మెగా డీఎస్సీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ భాగంగా సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రవి, రాష్ట్ర కౌన్సిలర్ పి రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ అబ్దుల్ హై, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వీఎస్‌కె రాజేశ్వరరావు, పెన్షనర్స్ తాలూకా ప్రధాన కార్యదర్శి మాదాద్ వలి, జిల్లా ఆడి కమిటీ సభ్యులు బి. బుజ్జి బాబు, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ చవలం వెంకటేశ్వర్లు, బాలకాశిరెడ్డి, నాగార్జున పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

ప్రజాశక్తి-బాపట్ల

మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ప్రకాశవంతమైన భవితకు బంగారు పునాదులు పడతాయని బాపట్ల డిఎస్పి ఏ .శ్రీనివాసరావు అన్నారు. నేను శనివారం బాపట్ల పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలం ఎంతో విలువైంది. జరిగిపోయిన కాలం తిరిగి రాదు. కాలం విలువ తెలుసుకొని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యనభ్యశించాలన్నారు. విద్యార్థి దశనుండే కృషి పట్టుదల తో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ వంటి విద్యాసంస్థలు సేవాభావంతో అందించే విలువైన విద్యతో విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సభలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్ప లనేని శ్రీనివాసరావు మాట్లాడారు. సభానంతరం నిర్వహించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు సభికుల్ని అలరించాయి. ఈ సందర్భంగా పబ్లిక్ స్కూల్ తో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎడ్యుకేషన్ సొసైటి ఉపాధ్యక్షులు దొప్పలపూడి రామమోహనరావు,గెల్లి దిలీప్,సభ్యులు తిమ్మరాజు సుబ్బారావు, ఇన్చార్జి ప్రిన్సిపల్ సుబ్బరామయ్య పాల్గొన్నారు.

మోకాలి మార్పిడి సర్జరీల్లో విప్లవాత్మక మార్పులు

'అపోలో' సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు మదన్‌మోహన్‌రెడ్డి వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు మదన్‌మోహన్‌రెడ్డి

మోకాలి మార్పిడి సర్జరీలలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో రోబోటిక్ సర్జరీలు అందుబాటులో ఉన్నట్లు సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు అత్యాధునిక టెక్నాలజీతో నిర్వహించే ఈ రోబోటిక్ సర్జరీ ఇప్పటికే విజయవంతమైందన్నారు. నెల్లూరు జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల వారి సౌకర్యార్థం ఈ రోబోటిక్ సర్జరీ ఇప్పుడు నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఒంగోలులోని అపోలో ఆస్పత్రి ఇన్ఫర్మేషన్ సెంటర్లో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆర్థోపెడిక్ సీనియర్ కన్సల్టెంట్, రోబోటిక్ నీ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ మదన్ మోహన్‌రెడ్డి, ఆర్థోపెడిక్ డాక్టర్లు పమ్మి కార్తీక్‌రెడ్డి, పథ్వి, వివేకానందరెడ్డి, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మదన్ మోహన్‌రెడ్డి తమ వద్ద రోబోటిక్ సర్జరీ చేసుకొని ప్రస్తుతం ఆరోగ్యంగా జీవిస్తున్న పలువురు పేషెంట్లను మీడియాకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మదన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో నిర్వహించే మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలో అనేక ఇబ్బందులు ఉండేవన్నారు. రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ ద్వారా, కచ్చితత్వంతో పాటు, రోగికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండడం, నొప్పి కోత తక్కువగా ఉండడం, త్వరగా రికవరీ కావడం వంటివి ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ రోబోటిక్ సర్జరీలో ముందుగా కంప్యూటర్లో 3డి నమూనాను రూపొందించుకొని, రోగి సిటీ స్కాన్ ఆధారంగా ఏ భాగంలో ఆపరేషన్ చేయాలో ఒక ఖచ్చితమైన వర్చువల్ ప్లానింగ్ ఏర్పాటు చేసుకొని రోబోటిక్ ఆర్మ్ అసిస్టెండ్ టెక్నాలజీ ద్వారా వైద్యులు ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేస్తారన్నారు. తద్వారా రోగి త్వరగా కోలుకోవడంతో పాటు శాస్త్ర చికిత్స అనంతరం కూడా నొప్పి లేకుండా, తన సాధారణ కార్యకలాపాలను కొనసాగించుకోగలుగుతారని వెల్లడించారు. మహా నగరాలకే పరిమితమైన ఈ మోకాళ్ళ మార్పిడి రోబోటిక్ సర్జరీని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్లో అందుబాటులోకి తీసుకువచ్చామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నెల్లూరులోని అపోలో స్పెషాలిటీ ఆసుపత్రిలో శనివారం నాల్గో రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ డాక్టర్ మదన్మోహన్ రెడ్డి నేతత్వంలో డాక్టర్లు వివేకానందరెడ్డి, శశిధర్ రెడ్డి ద్వారా విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఇప్పటివరకు ఒంగోలులో చాలామందిని రోబోటిక్ ద్వారా చెన్నైలో ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అపోలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని ఎంపిడివో ఎం రంగసుబ్బారాయుడు హెచ్చరించారు. శనివారం వీరభద్రాపురం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపిడివో కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులు బాధ్యతలు తెలుసుకోవాలి

ప్రజాశక్తి-దరిశి

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండి బాధ్యతలు, విధులు తెలుసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి జిఎల్‌వి ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక బిసి కా లేజి హాస్టల్‌లో విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాదులు చెన్నకేశ వులు, మనోరమ్మ, మంజుల, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం సమీపంలోని సన్‌జో సేవాలయంలో ఆశ్రయం పొందుతున్న మానసిక వికలాంగులకు హార్ట్ లాండ్ గ్రేస్ అజ్ సంస్థ చైర్మన్ ఎనిబెర మమతా బెంజిమెన్ ఆధ్వర్యంలో శనివారం నిత్యవసర వస్తువులు, దుస్తులను పంపిణీ చేశారు. యర్రగొండపాలెం మండలంలోని గంజివారిపల్లి పంచాయితీ పరిధిలో గల గిరిజన గూడేల్లో నివసిస్తున్న చెంచు గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. యల్లారెడ్డిపల్లె గ్రామంలోని నిరుపేదలైన వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో యర్రగొండపాలెం నియోజకవర్గ దళిత యువ నాయకుడు డాక్టర్ చిలక అనిల్‌కుమార్, హార్ట్ లాండ్ గ్రేస్ అజ్ సంస్థ చైర్మన్ ఎనిబెర మమతా బెంజిమెన్, ఎనిబెర నాగయ్య, ముటుకూరి కరుణ, బాబు, ముటుకూరి దానం పాల్గొన్నారు.

శనీశ్వరాలయంలో ఉన్న న్యాయమూర్తులు

శనీశ్వరాలయంలో జిల్లా జడ్జి దంపతులు

ప్రజాశక్తి-జరుగుమల్లి

మండలంలోని నర్సింగోలు గ్రామంలో ప్రత్యేక లింగరూప శనీశ్వర ఆలయంలో ఒంగోలు జిల్లా జడ్జి అర్ శివకుమార్ దంపతులు, కందుకూరు సీనియర్ జడ్జి యన్ విజయబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డాక్టర్ జంధ్యాల చంద్ర భాస్కర శాస్త్రి అధ్వర్యంలో తిల తైలాభిషేకం, హెూమాలు జరిపి వేద పండితులు ఆశీర్వాదం అందించారు.

బెదిరింపులకు భయపడను..

వైసిపి నేత 'పెద్దిరెడ్డి'

ప్రజాశక్తి-మార్కాపురం

మాట్లాడుతున్న పెద్దిరెడ్డి

రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి తాము ప్రజలకు వివరించడం తప్పేమీ కాదని, బెదిరింపులకు భయపడనని వైసిపి రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. మార్కాపురంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఆయన సోదరుడు కందుల రామిరెడ్డిలు వారివారి అనుచరులతో తానేదో తప్పుగా మాట్లాడానని, క్షమాపణ చెప్పాలని తనను బెదిరిస్తున్నారని ఆరోపించారు. తాను తప్పుగా మాట్లాడనప్పుడు క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం ఇస్తే మార్కాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానన్నారు. నీ అంతు చూస్తామని బెదిరిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 15 మందికి పైగా కందుల నారాయణరెడ్డి అనుచరులు బెదిరించారన్నారు. తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

ఫ్లోరిన్ బాధితులకు అండగా ఉంటాం

జిల్లా ఫ్లోరోసిస్ అధికారి డాక్టర్ అనిల్‌కుమార్

ప్రజాశక్తి-పొదిలి

బాధితులకు పరికరాలు పంపిణీ చేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

మండలంలోని రాజుపాలెం గ్రామంలో ఫ్లోరిన్‌తో బాధపడుతున్న బాధితులకు ప్రభుత్వం వైపు నుంచి సహాయ సహకారాలు అందించి అండగా ఉంటామని జిల్లా ఫ్లోరోసిస్ అధికారి డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. శనివారం పొదిలి నగర పంచాయతీ ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాజుపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఫ్లోరిన్ సమస్యతో బాధపడుతున్న వారికి రీహ్యాబిటేషన్ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజుపాలెం ఫ్లోరోసిస్ సమస్యను తాను జిల్లా అధికారి డాక్టర్ జి భగీరథదేవి, మరియు రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ ఇ. ప్రశాంతల దష్టికి తీసుకెళ్లి సమస్య తీవ్రత వివరించి.. బాధితులకు 33 మందికి రిహాబిటేషన్ పరికరాలు (వీల్ చైర్లు, వాకర్స్, వాకింగ్ స్టిక్స్, లుబార్ బెల్ట్) మంజూరు చేయించామన్నారు. బాధితులు చేతి పంపుల ద్వారా వచ్చిన నీటిని తాగడం వల్ల ఈ సమస్య బారిన పడ్డారని.. ప్రస్తుతం అందరూ త్రాగు నీరుకు సాగర్ నీటిని (ఎన్‌ఏపి వాటర్) వాడాలని సూచించారు. ప్రతి ఒక్కరూ క్యాల్షియం మాత్రలు, విటమిన్ సి, మల్టీవిటమిన్ మాత్రలు తీసుకోవాలని, పాలు, గుడ్లు, ఆకు కూరలు, పండ్లు తినాలని తెలిపారు. ఈ సందర్భంగా వీల్ ఛైర్‌లను రోటరీక్లబ్, రెడ్‌క్రాస్ సొసైటీ వారు, వాకర్స్, వాకింగ్ స్టిక్స్‌ను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బాధితులకు అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఉప్పలపాడ వైద్యాధికారి డాక్టర్ టి సుష్మ, హెల్త్ సూపర్వైజర్ నారు శ్రీనివాసరెడ్డి, ఏఎన్‌ఎంలు మాధవి, విజయ ఆశాలు శ్యామల, పద్మ, లక్ష్మి, జీవిత పాల్గొన్నారు.

'అప్పర్ భద్ర'తో వెలుగొండకు అన్యాయం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణంతో వెలుగొండ ప్రాజెక్టుకు అన్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి తెలిపారు. దీనిపై ఈ నెల 6న ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో అర్జీ అందజేశారు. అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరారు. స్పందించిన జిల్లా నీటిపారుదల వలయం పర్యవేక్షక ఇంజనీరు జె లక్ష్మిరెడ్డి ఈ నెల 23వ తేదిన నాగార్జున సాగర్ చీఫ్ ఇంజనీర్‌కు వెంకటరామిరెడ్డి విజ్ఞాపణ పత్రాన్ని పంపారు. కర్నాటక రాష్ట్రం నందు కృషానది పైన అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మించుట వల్ల దిగువకు కష్ణా నది బేసిన్ యందు ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యందలి ప్రాజెక్టు అయిన శ్రీశైలం, నాగర్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టుల యందు నీరు సంవద్ధిగా లభించదని, కావున ప్రాజెక్టుల ఆయకట్టునకు నీటిని సక్రమంగా సరఫరా చేయడం సాధ్యపడదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి తగుచర్యల నిమిత్తం తెలియజేసినట్లు వెంకటరామిరెడ్డి శనివారం తెలిపారు.

సాగు విధానం అద్భుతం..

జర్మనీ సైంటిస్ట్ కితాబు

ప్రజాశక్తి-టంగుటూరు

మిరప సాగు విధానాన్ని శాస్త్రవేత్తకు వివరిస్తున్న వ్యవసాయ అధికారులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాగు ఎంతో అద్భుతమని జర్మనీ దేశ శాస్త్రవేత్త డాక్టర్ సర్వీ నెబురుస్ కితాబునిచ్చారు. వ్యవసాయం సాగు పరిశీలన నిమిత్తం శనివారం మండలంలోని మర్లపాడు గ్రామానికి విచ్చేసిన జర్మనీ దేశ శాస్త్రవేత్త ఇక్కడ వ్యవసాయం ద్వారా ఏపి పంటలు పండిస్తారు, వ్యవసాయ సాగు విధానం, పంటల సాగుకు ఏమి అవసరమని స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు జర్మనీ శాస్త్రవేత్తను మర్లపాడులోని మిరప, వరి తదితర పంటలు సాగవుతున్న పొలాల వద్దకు తీసుకెళ్లారు. క్షేత్రస్థాయి పంటల సాగు విధానాన్ని విత్తనం నాటిన దగ్గర నుండి పంట చేతికందే దశ వరకు స్థానిక వ్యవసాయ అధికారులు జర్మనీ సైంటిస్ట్‌కు క్షుణ్ణంగా వివరించారు. ప్రధానంగా రాష్ట్ర కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ప్రకతి వ్యవసాయ విధానాన్ని వివరిస్తూ ఈ పంటల సాగులో రసాయన మందులను పూర్తిగా నిషేధిస్తూ ఘన, ద్రవ జీవామతం ల వినియోగం, విత్తన గుళికల ప్రయోజనాన్ని శాస్త్రవేత్త నెబురుస్ కు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మన పంటల సాగు విధానాన్ని ఎంతో శ్రద్ధగా ఆలకించి.. స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు, ప్రకతి వ్యవసాయ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రాష్ట్ర కార్యాలయం అధికారి ఆర్ సి వెంకట్రావు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి, మండల వ్యవసాయాధికారి జి స్వర్ణలత, ప్రకతి వ్యవసాయ కార్యకర్తలు వెంకట్రావు, విజయలక్ష్మి, స్థానిక రైతు భరోసా కేంద్రం, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

కొలుకుల ఎంపిపిఎస్ పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



వినూత్న రీతిలో లెక్కలు బోధిస్తున్న దృశ్యం

నూతన విద్యా విధానంలో బాగంగా ఫౌండేన్ పాఠశాలల్లో 1వ తరగతి లెక్కలను కొత్త గేమ్స్ ద్వారా నేర్పించడం జరుగుతుందని ఎంఈవో పి ఆంజనేయులు తెలిపారు. శనివారం ఆయన మండలంలోని కొలుకుల ఎంపిపిఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. విజయవాడలో ట్రైనింగ్ తీసుకున్న ఉపాధ్యాయుడు రామిరెడ్డి 1వ తరగతి విద్యార్థులకు వినూత్న రీతిలో లెక్కలు బోధిస్తున్న విధానం ఎంఈవో పి ఆంజనేయులుకు తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మినారాయణ, ప్రభాకర్, సిఆర్‌పిలు హనుమనాయక్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జడ్పీటీసీ రత్నరాజుపై దాడి

ప్రజాశక్తి-ముండ్లమూరు

మండల జెడ్‌పిటిసి తాతపూడి రత్నరాజుపై శుక్రవారం శంకరాపురం గ్రామంలో దాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శుక్రవారం శంకరాపురం గ్రామంలో సచివాలయ కన్వీనర్ మేడికొండ జయంతి కొత్త ఇంటికి దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు శ్రీధర్‌తో కలసి వెళ్లగా గ్రామానికి చెందిన మేడికొండ నారాయణస్వామి, ఆయన భార్య మేడికొండ అనురాధ రత్నరాజును దర్భాసలాడుతూ దాడిచేసి గాయపర్చారని ముండ్లమూరు పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. మండలంలో ప్రజాప్రతినిధికే రక్షణ లేకుండా పోయిందని, సామాన్యులపై వైసిపి నాయకులు దాడులు చేయడం దుర్మార్గమన్నారు. దాడిచేసిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి న్యాయం చేయాలని కోరారు.

ఆశాజనకంగా పొగాకు ధరలు

గరిష్ట ధర రూ.200, కనిష్ట ధర రూ.196

ప్రజాశక్తి-పొదిలి

స్థానిక పొగాకు వేలం కేంద్రంలో రెండోరోజు శనివారం వేలం ఆశాజనకంగా సాగింది. వేలం నిర్వహణాధికారి గిరిరాజ్ కుమార్ ఆధ్వర్యంలో వేలం ప్రారంభం కాగా 119 బేళ్లు వచ్చాయి. అందులో105 బేళ్లు అమ్మకం జరిగాయి. గరిష్ట ధర రూ.200 పడగా కనిష్టం రూ.196 పలికింది. వాటిలో ఐటిసి 90, గాడ్‌ఫ్రే ఫిలిఫ్స్ 5, అలయన్స్ వన్ ఇండస్ట్రీ 4, ప్రీమియర్ టుబాకో 3, మహమ్మద్ ఎంటర్ ప్రైజెస్ 2, భారత్ టుబాకోస్ 1 కొనుగోలు చేశాయి. రెండో రోజు ఆశాజనకంగా సాగడంతో రైతులు ఉత్సాహంగా వేలంలో పాల్గొన్నారు.

పెట్రోల్ బంకును ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

పెట్రోల్ బంకును ప్రారంభించిన మంత్రి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని కాలేజి రోడ్డులో ఆర్‌టిసి డిపో ఎదురుగా 'శ్రీహర్షవర్ధన్ పెట్రోలియమ్స్'ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు, వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగికి 'ముత్తుముల' పరామర్శ

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం పట్టణంలో టిడిపి ఎస్సీ నాయకులు సిరివెళ్ల రవికుమార్ తండ్రి రిటైర్డ్ ఉద్యోగి సామ్యూల్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

భోజనం రుచి చూస్తున్న సర్పంచ్ మరియబాబు

గ్రామాల్లో విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

సర్పంచ్ మరియబాబు

ప్రజాశక్తి మర్రిపూడి

గ్రామాలలో ప్రతిఒక్కరూ విద్యావంతుడు కావాలలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని గుండ్లసముద్రం సర్పంచి గురజాల మరియబాబు అన్నారు. శనివారం గుండ్లసముద్రం పంచాయతీ పరిధిలోని ఆదిఆంధ్ర పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు వండుతున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో వీఆర్వో ఎస్‌కె ఖాసీంవలి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఎస్.కె.చాంద్‌బాషా, ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.సుభాని పాల్గొన్నారు.

రేపల్లెలో హౌసింగ్ డే..

గృహాలను సందర్శించిన ఆర్డీవో జగన్నాథం పార్థసారథి

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె పట్టణంలోని జగనన్న కాలనీలో ఆర్డీవో జగన్నాథం పార్థసారథి హౌసింగ్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో స్థానికంగా జగనన్న లే అవుట్లను పరిశీలించారు. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళిక సూచించారు. నూతనంగా నిర్మాణాలు చేపట్టిన ఎస్‌టి కాలనీ గృహాల నిర్మాణాలను సందర్శించి అధికారులకు త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. జగనన్న ఇళ్ల నిర్మాణాల ప్రగతి, మౌలిక సదుపాయాల కల్పనపై గృహ నిర్మాణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గృహ నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. కాలనీలో ఇప్పటికే విద్యుత్, నీటి సరఫరా, రోడ్ల నిర్మాణం వంటి మౌలిక వసతులను లబ్ధిదారులకు

హౌసింగ్ డేలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ జగన్నాథం

అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. బేస్‌మెంట్ స్థాయిలోనే ఎగుడు దిగుడు లేకుండా క్రమ పద్ధతిలో సమాంతరంగా నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్ట్ ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. రెండు పూటలా ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకూ వాటరింగ్ చేస్తూ ఉండాలన్నారు. లబ్ధిదారుల నుంచి ఫిర్యాదు లేకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణానికి కావాల్సిన బ్రిక్స్, ఐరన్, ఇసుక, సిమెంట్ కొరత లేకుండా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేందుకు అధికారులు సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. గృహ నిర్మాణాలపై సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్డీఓ జగన్నాథం పార్థసారథి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి విజయ సారథి, తహశీల్దారు మల్లికార్జునరావు, సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

తూములకు మట్టిగోతాలు వేసి నీటిని నిలుపుదల చేస్తున్న రైతులు

నీటి నిలుపుదలతో అగచాట్లు

ప్రజాశక్తి-పామూరు

పామూరు పాతచెరువు నీరు నిలుపుదల చేసుకోవడంలో ఆయకట్టు రైతులకు సవాల్‌గా మారింది. పామూరు పాత చెరువుకు తూముల నుంచి నీటి వృథాగా వదిలి వేయడంతో చెరువు ఆయకట్టు రైతులు అడ్డుకుని నీటిని ఆపు చేశారు. ఈ సంఘటన శనివారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. ఆ చెరువులో చేపలు పెంపకం కొనసాగిస్తున్నారు. చెరువు నిండా నీళ్లు ఉన్నందున చేపలు పట్టుకునేందుకు నీటిని వదిలేందుకు చేపల పెంపకందారులు ఎన్నో దొంకతిరుగుళ్లతో నీటిని వదులుతున్నారు. ఆ చెరువు కింద ఎలాంటి పైర్లు లేకపోయినా చెరువులో సగం నీటిని వృథాగా వదిలి వేయడంతో రైతులు చూడలేక ఆవేదన వ్యక్తం చేసి అడ్డుకోవడం జరిగింది. గత మూడు సంవత్సరాల కితం చెరువు ఎండిపోతే భూగర్భ జాలాలలో నీరు లేక బోర్లు ఎండిపోయి ప్రజలు నీటి కష్టాలు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. పంచాయతీ నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిన విషయం అధికారులకే ఎరుక. చెరువు మీద పంచాయతీకి అన్ని హక్కుల ఉన్నా వృథాగా నీరు పోతుంటే అధికారులు ఎందుకు స్పందించడం లేదని రైతులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నీటిని వదిలిన ప్రతిసారీ రైతులు పనులు మానుకుని అడ్డుకోవడం అధికారులకు అవమానమనిపించడంలేదా అని సంబంధిత అధికారి శ్రీనివాసులును ప్రజలు ప్రశ్నించారు. చేపల ఆదాయంలో వాటాలు తీసుకోవడం వల్ల వారిపై చర్యలు తీసుకోలేకపోతున్నారని రైతులు మస్తాన్‌రావు, మౌలాలి, మాల్యాద్రి, సురేష్, నారాయణ ఆరోపించారు. నీటిని వదిలితే అధికారులపై నమ్మకం లేదని కోర్టును ఆశ్రయించడ జరుగుతుందని అధికారులకు తెలిపారు.

చేపలు పట్టుకునే హక్కు ఎవరికీ లేదు

ఇరిగేషన్ ఎఇఇ శ్రీనివాసరావు

ఇరిగేషన్ అధికారి ఎఇఇ శ్రీనివాసరావు వివరణ అడుగగా డిఇ ఆదేశాల ప్రకారం చెరువు నీటిని వదిలే హక్కు ఎవరికి లేదని అలా వదిలితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువులో చేపలు వేయడంగాని, పట్టుకోవడం గాని ఎవరికీ హక్కు లేదని పేర్కొన్నారు. పంచాయతీకి 2022 జూలై నుంచి 2023 జూన్ వరకు చేపలు సొసైటి రెన్యువల్ జరగకపోవడంతో చేపలు పట్టుకునే హక్కు ఎవరికీ లేదని ఆయన తెలిపారు. చేపలు ఎవరైనా పట్టుకుంటుంటే తమకు సమాచారం ఇవ్వాలని అధికారులు తెలియజేశారు.

మాట్లాడుతున్న జిల్లా సహిత విద్యా సమన్వయకర్త కుంభ నాగేంద్రమ్మ, చిత్రంలో వైద్యులు

వైద్య నిర్ధారణ శిబిరం విజయవంతం

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి భవిత కేంద్రంలో సమగ్ర శిక్ష బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు ఉచిత సహాయ ఉపకరణాల కోసం వైద్య నిర్ధారణ శిబిరం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సహిత విద్య సమన్వయకర్త కుంభా నాగేంద్రమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ జయచంద్ర కుమార్ (పిహెచ్‌సి మోదేపల్లి) టి నాగకోటేశ్వరరావు (సైకాలాజిస్టు) పి చంద్రయ్య (ఆడియాలజిస్టు), లాస్య (ఆప్తమాలజిస్టు) ఎం ఇందిరా ప్రియదర్శిని (ఫిజియో థెరపిస్టు) నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్రమ్మ మాట్లాడుతూ కొద్దిరోజులలో ఉపకరణాలు అందించనున్నట్లు తెలిపారు. 209 మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించారు. త్వరలో సంబంధిత ఉపకరణాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి, జె పంగులూరు, కొరిశపాడు, సంతమాగులూరు, బల్లికురవ మండలాల నుంచి 209 మంది పిల్లలు హాజరయ్యారని, వారిలో 129 మందికి ఉపకరణాలు అందజేస్తారని తెలియజేశారు. మానసిక వైకల్యం పిల్లలు 52 మంది, వినికిడిలోపం 33 మంది, చలన వైకల్యం 40 మంది, దృష్టి లోపం 4 మందికి ఉపకరణాలు అందించడం జరుగుతోందని తెలియజేశారు.

ఇంకొల్లులో నేత్రదానం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్: ఇంకొల్లులో నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన చుండు హనుమంతరావు(86) మృతి చెందగా కుటుంబ సభ్యులు హనుమంతరావు నేత్రాలను దానం చేశారు. గుంటూరు శంకరకంటి వైద్యశాల వారు ఇంకొల్లు వచ్చి కార్నియాలు సేకరించారు. 489వ నేత్రదానం జరిగిందని రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ అవయవదాన కమిటీ సభ్యులు జట్టి వెంకటేశ్వర్లు, సోమేపల్లి రామమోహన్ రావు మరియు అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి భవనం అంజిరెడ్డి, కరిశమలేశ్వరరావు, వంకాయలపాటి శ్రీమన్నారాయణ కుటుంబ సభ్యులు లక్ష్మి కుమార్తె కావూరి రమాదేవిలను, వారి బంధుమిత్రులను అభినందించారు.

జగనన్న కాలనీలో నీటి సమస్య పరిష్కరిస్తాం

ప్రజాశక్తి-బాపట్ల

జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలకు ఆటంకంగా ఉన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ తెలిపారు. శనివారం బాపట్ల పాడిసన్ పేట జగనన్న లేఔట్‌లో నీటి కోసం వేస్తున్న బోరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భానుప్రతాప్ మాట్లాడుతూ మార్పి నెలాఖరుకల్లా లేఔట్లలో గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా గృహ నిర్మాణాలకు నీటి సమస్య తలెత్తకుండా అవసరమైన బోర్లు వేయించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. త్వరలో మూలపాలెం జగనన్న కాలనీ

జగనన్న లేఔట్‌లో వేస్తున్న బోర్లను పరిశీలిస్తున్న కమిషనర్

లేఔట్‌కు పైపులైన్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదేవిధంగా పాడిసన్ పేట, బేతని కాలనీ జగనన్న లేఔట్లలో రహదారుల నిర్మాణం, విద్యుత్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. ప్రభుత్వం అందించే సిమెంటు, ఇసుక గృహోపకరణాలకు సంబంధించి త్వరితగతిన లబ్ధిదారులకు అందే విధంగా గృహ నిర్మాణ శాఖ ద్వారా బాపట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు ఆవరణలో ప్రభుత్వం అందించే సామగ్రి పంపిణీ జరుగుతుందని అన్నారు. లేఔట్ల పరిశీలన కార్యక్రమంలో మునిసిపల్ ఏఈ శ్రీనివాసులు, గృహ నిర్మాణ శాఖ డిఈ కె శ్రీనివాసరావు, కె శ్రీనివాసరావు, ఏఈ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న అధికారులు

పారిశుధ్య పనులను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి-మేదరమెట్ల

మండలంలోని మేదరమెట్ల గ్రామంలో పారిశుధ్య పనులను స్థానిక ఎండిఒ బి సురేష్‌బాబు పరిశీలించారు. ప్రతి శనివారం జరిపే కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పంచాయతీ కార్మికుల పనులను పరిశీలించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జె లక్ష్మీకాంత్, గ్రామ సర్పంచ్ బొనిగల ఎలిసమ్మ, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అనిల్‌కుమార్

పేదలకు సాయం చేయడంలో ఆనందం

- పద్మ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఘంటా అనిల్ కుమార్

ప్రజాశక్తి-చీరాల

ఆపదలో ఉన్న వారి అవసరాలను గుర్తించి సాయం అందించడంతోపాటు పేదవారికి చేయూతను ఇవ్వడంలో ఎంతో ఆనందం ఉన్నదని ఆ దిశగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని పద్మ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ గంట అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం విఠల్ నగర్‌లో ఉన్న ఆయన స్వగృహంలో నూతనంగా పద్మ భాస్కర్ ఫౌండేషన్ ఆయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో ఉపాధ్యాయులుగా పని చేసిన అనిల్ కుమార్ తల్లిదండ్రుల సహకారంతో పేద విద్యార్థులకు చదువుతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఎంతోమంది నిరుపేదలకు ఆర్థిక సాయం అందించారు అన్నారు. ఇటీవల కాలంలో తమ తల్లిదండ్రులు మరణించడంతోటి వారి ప్రేమ అభిమానాలతో తన తల్లిదండ్రుల పేరుతో పద్మ భాస్కర్ ఫౌండేషన్ నిర్మించామని, రానున్న కాలంలో ఈ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని అన్నారు. ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంట రాజేంద్రప్రసాద్ (ప్రముఖ టొబాకో వ్యాపారి) వలివేటి పూర్ణచంద్రరావు (రిటైర్డ్ లెక్చరర్) జాన్ రాధా (యూఎస్ఏ) ఫౌండేషన్ కమిటీ ప్రతినిధులు పలువురు మిత్రులు పాల్గొనడం జరిగింది.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-పర్చూరు

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ గుంటూరు, ఒంగోలు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన పర్చూరులో సతీష్ ట్రేడర్స్, మహాలక్ష్మి సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. సతీష్ ట్రేడర్స్‌లో ఎరువులు, డిబిటి మిషిన్ అమ్మకానికి, ఉన్న నిల్వలకు తేడా ఉన్న 20-20, 013 ఎరువు ధరకు రూ.82,350 వ్యత్యాసం ఉందని దీనిపై 6ఎ కేసు నమోదు చేయాలని విజిలెన్స్ ఏఓ జె వాసంతి మండల వ్యవసాయాధికారి ఎస్ రామ్మోహన్‌రెడ్డిని ఆదేశించారు. మహాలక్ష్మి సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణంలో ఎస్ఎస్‌పి ఎరువు అమ్మకానికి ఉన్న నిల్వలకు రూ.1,12,000 వ్యత్యాసం ఉండటంతో సదరు దుకాణంపై కూడా 6ఎ కేసు నమోదు చేశామన్నారు. రెండు దుకాణాల్లో బయో ప్రొడక్షన్‌ను గుర్తించి వాటిని శాంపిల్ తీసి ల్యాబ్‌కు పంపమని వాసంతి ఆదేశించారు. తనిఖీల్లో గుంటూరు విజిలెన్స్ ఎస్ఐ ఎం రామచంద్రయ్య, ఒంగోలు సిఐ బివివి సుబ్బారావు, ఎస్ఐ జి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగర ప్రజలకు ఈ వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. రామతీర్థం జలాశయం నుంచి ఒంగోలులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు విడుదల అవుతున్న సాగర్ జలాలను శనివారం మంగమూరు సమీపంలోని ఎన్ఎస్పి కెనాల్ వద్ద ఆయన పరిశీలించారు. అనంతరం ఒకటో సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు వస్తున్న నీటి తీరును పరిశీలించారు.రంగరాయుడు చెరువు పంప్‌హౌస్, చెరువులను పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఒకటి, రెండు సమ్మర్ స్టోరేజి ట్యాంకులలో 5800 మిలియన్ లీటర్ల సామర్థ్యానికి గాను ప్రస్తుతం 3350 మిలియన్ లీటర్ల నీరు అందుబాటులో ఉందన్నారు. మిగిలిన నీటిని కూడా సాగర్ జలాలతో నింపుతామని పేర్కొన్నారు.

సమ్మర్‌స్టోరేజి ట్యాంకును పరిశీలిస్తున్న కమిషనర్

రంగరాయుడు చెరువుమీద ఉన్న ఓపెన్ జిమ్‌లో మరమ్మత్తులకు గురైన వ్యాయామ పరికరాలను వెంటనే రిపేరు చేయించాలని, చెరువు కట్టమీద చెత్తా, చెదారాలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట కార్పొరేషన్ ఇంజినీర్ కె మాల్యాద్రి, డిఈఈ రఘురాం, ఎఈ అంజిరెడ్డి, ట్యాప్ ఇన్‌స్పెక్టర్ నరసింహారావు, తదితరులు ఉన్నారు.

సచివాలయం సందర్శన..

నగరంలోని రాజపానగల్‌రోడ్డు -1 సచివాలయాన్ని కమిషనర్ వెంకటేశ్వరరావు శనివారం సందర్శించారు. ఆస్థిపన్ను, నీటి పన్నుల వసూళ్ళ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ రకాల సర్వేలమీద సమీక్షించారు. మార్చినెలాఖరుకు సచివాలయం పరిధిలో ఆస్థిపన్ను, నీటి పన్నులు వందశాతం వసూలు చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న సచివాలయ ప్లానింగ్ సెక్రటరికి షోకాజ్ నోటీసు ఇవ్వాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయం పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి గురించి ఎమినిటిస్ సెక్రటరీని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నిత్యావసరాలు అందజేస్తున్న శ్రీనివాసరావు

సేవా కార్యక్రమాలపై మక్కువ పెంచుకోవాలి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సేవా కార్యక్రమాల పట్ల ప్రతి ఒక్కరూ మక్కువ పెంచుకోవాలని ఎపిఆర్ఎస్ఏ ఒంగోలు కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు ఊతకోలు శ్రీనివాసరావు తెలిపారు. కీర్తిశేషులు ఏలం భాగ్యలక్ష్మి ఐదో వర్ధంతిని పురస్కరించుకొని ఆమె కుమారుడు ప్రశాంత ఆధ్వర్యంలో ఒంగోలులోని సీతారాంపురంలోని సమతా మహిళా వేదిక వద్ధాశ్రమంలో వద్ధులకు నిత్యావసర వస్తువులతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఊతకొలు శ్రీనివాసరావు మాట్లాడుతూ తన తల్లి జ్ఞాపకార్థం సందర్భంగా ప్రశాంత్ సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషదాయకమన్నారు. ప్రశాంత్ ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేపట్టి ఎదుటివారికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం వద్ధాశ్రమంలో ని వద్ధులకు నిత్యావసర వస్తువులు అందజేశారు కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు అంక బాబు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పేస్ కళాశాలకు పరిశోధన కేంద్రం మంజూరు..

కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాల కీర్తి కిరీటంలో మరో కలికి తురాయి చేరింది. పేస్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగానికి ప్రముఖ యూనివర్సిటీ జె.ఎన్.టి.యు కాకినాడ పరిశోధన కేంద్రాన్ని మంజూరు చేసినట్లు కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆయన మాట్లాడుతూ ఈ పరిశోధనా కేంద్రం ద్వారా కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానానికి మరింత దోహదపడుతుందని మద్దిశెట్టి శ్రీధర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తో పాటు ప్రిన్సిపల్ జీవీకే మూర్తి, పరిశోధన కేంద్రం డీన్ అనిల్ కుమార్, తదితరులు పాల్గొని కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి దారా సురేష్, కళాశాల అధ్యాపక బందానికి అభినందనలు తెలియజేశారు.

భూసేకరణ పనులు పూర్తి చేయండి

అధికారులకు జేసీ ఎం.అభిషిక్త్ కిషోర్ ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జేసీ ఎం.అభిషిక్త్ కిషోర్

రహదారులు, రైల్వే మార్గాలకు అవసరమైన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంయుక్త కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ ఆదేశించారు. శనివారం ఆయన ఈ పనులపై సంబంధిత అధికారులతో కలెక్టరేట్ ని స్పందన హాలులో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. బెంగళూరు- కడప- విజయవాడ ఎక్స్ప్రెస్వే నిర్మాణానికి అవసరమైన భూసేకరణకు సంబంధించి అవార్డులు పాస్ చేయడంలో పురోగతిపై ఆయన ఆరా తీశారు. 35 గ్రామాలకు గాను 21 గ్రామాలలో అవార్డ్ పాస్ చేశామని అధికారులు చెప్పగా, మిగతా గ్రామాలలో కూడా వేగం పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయంలో పెద్దగా పురోగతి కనపరచని తాళ్లూరు తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. ప్రభుత్వ భూమిని కూడా త్వరగా ప్రాజెక్ట్ అధికారులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్.హెచ్.-765 కు సంబంధించి అన్ని పనులు పూర్తి చేసి మార్చి 31 నాటికి ప్రభుత్వానికి భూమి అప్పగించేలా దష్టి పెట్టాలని జెసి స్పష్టం చేశారు. ఎన్. హెచ్. - 565 కు సంబంధించి అవార్డ్ పాప్ అయిన భూములను సత్వరమే ఎన్. హెచ్.ఎ.ఐ. కి అప్పగించాలన్నారు. ఎన్.హెచ్.-16, ఎన్.హెచ్.-544(డి). 167(బి) లకు సంబంధించిన పెండింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. గుంటూరు-గుంతకల్లు రైల్వే మార్గానికి భూసేకరణకు సంబంధించి నిధులు డిపాజిట్ కావటంతో భూములను వెంటనే రైల్వే అధికారులకు అప్పగించాలన్నారు. ప్రధానమంత్రి ప్రత్యేక దష్టి పెట్టిన నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే మార్గానికి అవార్డు క్లియర్ కావటంతో ఆ భూమిని కూడా అప్పగించేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో డిఆర్ఒ బి. చిత ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టర్ పేతు మాధవన్, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, కనిగిరి ఆర్డీవో సందీప్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గ్లోరియా. ఉమాదేవి పాల్గొన్నారు.

ఎండలో తల్లడిల్లుతున్న రోగులు

నీడ కల్పించాలని వినతి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల స్థాయి పెరిగింది. జిల్లా వైద్యశాలగా మార్చారు. దీంతో అన్ని రకాల జబ్బులకు వైద్యులు అందుబాటులో ఉండటం... అవసరమైన వైద్య పరికరాలు అందుబాటులో ఉండటంతో రోగుల తాకిడి పెరిగింది. గతంలో 150 మించని ఓపి... నేడు 350 నుంచి 400 వరకు పెరిగింది. వైద్యశాలలో పడకల సంఖ్య కూడా 100 నుంచి 150కి పెంచారు. ఓపి విభాగంలో పేరు నమోదు చేసుకుంటేనే వైద్యం కోసం డాక్టర్ వద్దకు వెళ్లాల్సి ఉంది. ఓపి వ్రాయించుకునేందుకు బారులు తీరాల్సి వస్తోంది. ఉదయం 9 గంటల నుంచి మమధ్యాహ్నం 11:30 వరకు క్యూ ఉంటోంది. ఓపి విభాగంలో రెండు కౌంటర్లు మాత్రమే ఉన్నందున ఓపి వ్రాయడంలో జాప్యం జరుగుతోంది. గంటల తరబడి రోగులు ఎండలో నిల్చోవాలంటే ఇబ్బందిగా ఉంది. కొందరు ఎండలో నిలబడి నీరసించి... క్రిందపడిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఓపి విభాగం వద్ద క్యూలో నిల్చున్న రోగులకు ఎండ తగలకుండా నీడ కల్పించాలని అధికారులను పలువురు కోరుతున్నారు. నీడ కల్పించడంతో పాటు క్యూ లైన్ వెంట బెంచీలు వేస్తే రోగులు కూర్చునేందుకు వీలుగా ఉంటుంది. దీంతో పాటు ఓపి విభాగంలో ప్రస్తుతం ఉన్న రెండు కౌంటర్లతో పాటు మరో రెండు కౌంటర్లను పెంచాల్సిన అవసరం ఉందనేది వైద్యశాల అధికారులు గుర్తించాలి మరి.!

ఎండలోనే క్యూలో నిలబడ్డ రోగులు

ఎన్నికల ప్రచారం ముమ్మరం

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల దాఖలు, వాటి పరిశీలన పూర్తయింది. పట్టభద్రుల నామినేషన్లలో 23 మంది, ఉపాధ్యాయుల నామినేషన్లు 8 మందివి ఆమోదం పొందాయి. ఉపసంహరణల అనంతరం తుదిగా ఎన్నికల బరిలో ఎంత మంది ఉన్నారు అనేది తేలుతుంది. ఎన్నికలకు మూడు నెలల ముందు నుంచే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. వారి తరపున ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాల నేతలు ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు.

ఓటర్లను నేరుగా కలుస్తున్నారు. వైసిపి, టిడిపి అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల నేతలపై ఆధారపడి సామాజిక మాధ్యమాల్లో తమ ప్రచారం చేసుకుంటున్నారు.

శాసనమండలి ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలో పెద్ద సంఖ్యలో జరిగిన అవకతవకలు వరుసగా వెలుగుచూస్తున్నాయి. ఒకే పేరుతో పదుల సంఖ్యలో ఓట్లు, 10వ తరగతి, ఇంటర్ చదివిన వారికి పట్టభద్రుల ఓట్లు, వేరే ప్రాంతాలకు చెందిన వారి ఓట్లు పెద్ద సంఖ్యలో ఓటర్ల జాబితాలో ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అధికార పార్టీ నేతలు పెద్ద ఎత్తున బోగస్ ఓట్లు చేర్పించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు నియోజకవర్గాల నుంచి ఎన్నికల కమిషన్‌కు, అధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. ఓటర్ల జాబితాలో డూప్లికేట్ ఓట్లు, ఒకే వ్యక్తి పేర్లు జాబితాలో రెండుచోట్ల నమోదైతే వాటిని విచారించి తొలగించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి తెలిపారు. కానీ ఈ మేరకు ఎలాంటి చర్యలూ తీసుకుంటున్న పరిస్థితులు కనిపించడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నగదు, మద్యం అక్రమ తరలింపులు అరికట్టడానికి జిల్లాల సరిహద్దుల్లో మండలాల సరిహద్దులలో స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బందాల నిఘా పెట్టారు. అన్ని ముఖ్యమైన రహదారుల వద్ద 24 గంటల పాటు పోలీసులు నిఘా ఉంచారు.

పోలీసులు, రవాణా శాఖ అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అన్ని రకాల చర్యలూ తీసుకుంటున్నట్లు చెబుతున్నారు కానీ తరచూ రోడ్డుప్రమాదాల్లో నిండుప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. శివరాత్రి రోజు రాత్రి సమయంలో మేదరమెట్ల జరిగిన రోడ్డు ప్రమాదంలో మొత్తం ఐదుగురు చనిపోగా వారిలో అద్దంకి ఎస్ఐ కుటుంబసభ్యులు కూడా ఉన్నారు. ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

తక్కువ సంఖ్యలో విద్యార్థులున్నారన్న కారణాలతో పలు ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు ప్రభుత్వం పూనుకున్నట్లు తెలుస్తోంది. తక్కువ సంఖ్యలో విద్యార్థులున్న పాఠశాలలను మూసివేసి సమీపం పాఠశాలల్లో విలీనం చేయనున్నట్లు చెబుతున్నారు. దీంతో 3 నుంచి 5 తరగతులు చదువుతున్న విద్యార్థులు మరింత దూరం వెళ్లి చదువుకోవాల్సి ఉంటుంది. ఈ కారణంగా చదువుకునే బాలికల సంఖ్య ఐదు తరగతుల లోపులోనే గణనీయంగా పడిపోతుందని భావిస్తున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి పలు ప్రభుత్వ పాఠశాలలు మూతపడటంతో అక్కడ చదువుతున్న వారందరూ ప్రైవేట్ పాఠశాల బాట పట్టాల్సి వస్తుందని విద్యావేత్తలు అంటున్నారు.

బాపట్లలో జరిగిన జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఉంచిన ప్రాజెక్టులు విద్యార్థులను ఎంతగానో ఆకర్షించాయి. జిల్లా వ్యాప్తంగా 125 పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులు తయారుచేసిన 141 ప్రాజెక్టులను ప్రదర్శనలో ఉంచారు. తాము రూపొందించిన ప్రాజెక్టుల ద్వారా కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులు వివరించారు. ఉత్తమంగా ఉన్న ప్రాజెక్టులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపారు.

గంజాయి వినియోగం ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయింది. గతంలో కొన్ని ప్రాంతాలకే పరిమితమైన గంజాయి ఇప్పుడు విస్తృతమైంది. విశాఖ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున గంజాయి అక్రమ రవాణా జరుగుతోంది. లారీలు, కార్లు, రైళ్ళ ద్వారా వస్తున్న గంజాయి ద్వారా ఆదాయం బాగా ఉండటంతో కొందరు దీన్నే వ్యాపారంగా మార్చి అమ్మకాలు జరుపుతున్నారు. పట్టణాలు, పల్లెలు, సముద్రతీర ప్రాంతాలు గంజాయికి నిలయాలుగా మారాయి. పోలీసులకు పట్టుబడుతుంది తక్కువ గానే ఉంటోంది. గంజాయి నిరోధానికి పోలీసు యంత్రాంగం మరింతగా కఠినచర్యలు తీసుకోవలసి ఉంది.

మార్చి నెలాఖరు నాటికి జగనన్న కాలనీ లే ఔట్స్ లో గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని రాష్ట్రప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తెస్తోంది. దీంతో జిల్లా అధికారులు స్థానిక అధికారులు, లబ్ధిదారులతో సమావేశాలు పెట్టి ఒత్తిడి తెస్తున్నారు. గృహ నిర్మాణ వ్యయం పెరిగిపోవడంతో పేదలు ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక చేయూతతో ఇళ్ళ నిర్మాణాలు పూర్తిచేయలేకపోతున్నారు. నిర్మాణాల పురోగతి సక్రమంగా లేని ప్రాంతాల్లో సచివాలయ సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్స్ తాఖీదులు అందుకుంటూ అధికారులు, లబ్ధిదారుల మధ్య నలిగిపోతున్నారు. గృహనిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రభుత్వం మరింత ఆర్థిక చేయూత ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

- ప్రజాశక్తి-బాపట్ల జిల్లా